ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 12TH APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 25 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 12 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 25 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి

**పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ**

న్యూఢిల్లీ,ఏప్రిల్11 మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళులు అర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు

2వ పేజిలో..

# దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరచే కుట్ర

- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి

హైదరాబాద్,ఏప్రిల్11 కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు. కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి



మిగతా 2వ పేజిలో..



## పూలే జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

న్యూఢిల్లీ,ఏప్రిల్11 మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీలోని నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమహనీయుడి ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎంపీ మల్లు రవి కూడా నివాళులు అర్పించారు.



## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

- సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన
- సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట,ఏప్రిల్11 పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే

మిగతా 2వ పేజిలో..

## ఈ సారి వర్షాలు తక్కువే

**జాగ్రత్తగా ఉండాలన్న వాతావరణ కేంద్రం**

హైదరాబాద్,ఏప్రిల్11 ఇప్పటికే ఎండలు దంచి కొడుతున్నాయి. అయితే అంతగా వర్షాలు మాత్రం పడవని వాతావరణ సంస్థ ప్రకటించింది. తాజాగా తెలంగాణలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నటు..

మిగతా 2వ పేజిలో..

## పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

- విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం
- అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ
- కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన



హైదరాబాద్,ఏప్రిల్11 ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు

మిగతా 2వ పేజిలో..

## బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

- కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



ములుగు,ఏప్రిల్11 కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశా రని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా

# బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

- అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు
- బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ

కోల్‌కతా,ఏప్రిల్11 పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ



అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్,

మిగతా 2వ పేజిలో..

# పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

➢ మొదటి పేజీ తరువాయి

సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందన్ని÷ర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## ఈ సారి వర్షాలు తక్కువే

➢ మొదటి పేజీ తరువాయి

తెలుస్తోంది. బలమైన ఎల్-నినో ప్రభావం, పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్ పరిస్థితుల కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని తెలంగాణ వెదర్ మ్యాన్ ట్వీట్ చేసింది. 2026 వర్షపాతానికి సంబంధించిన అంచనాలు తెలంగాణలో కొంత ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. కొన్నేళ్లుగా తెలంగాణలో మంచి వర్షాలు పడ్డాయని.. ముఖ్యంగా 2025లో అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది. రైతులు సాగు చేసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొంది. అయితే, 2026లో పరిస్థితి మారే సూచనలు కనిపిస్తున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించింది. 2018 సంవత్సరం తరహాలో ఈసారి వర్షపాతం ఉండొచ్చని అంచనా వేసింది. జూన్- సెప్టెంబర్ కాలంలో అన్ని నెలలూ 'సగటు కంటే తక్కువ' వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. కానీ, 2014-15 సంవత్సరాల మాదిరిగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని అంచనా వేసింది. మహబూబ్‌నగర్, నారాయణపేట్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్ వంటి ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశముందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉండడంతో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మేరకు నీటి వనరులను అన్నదాతలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. వరి వంటి ఎక్కువ నీరు అవసరమైన పంటలకు బదులుగా పప్పు, జొన్న వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని చెబుతున్నారు. విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడే సూచనలు ఉన్నందున ప్రభుత్వం, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# బిఆర్‌ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశ, దిశ లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

# పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

➢ మొదటి పేజీ తరువాయి

వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగిస్తోందని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించకపోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు. పూలే దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించుకున్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుందని అన్నారు. సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జా&ఝనాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్వాతంత్ర్యం÷-ర రాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కీర్తించారు.

## బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి

➢ మొదటి పేజీ తరువాయి

సంభాషించుకున్నారు. తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసుకున్నాయి. మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూడదో ట్రంప్ నిర్దేశిస్తురటారని రాహుల్ విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలను మోదీ తిప్పికొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు. తాజాగా వీరిద్దరు ముచ్చటించుకోవడం ఆసక్తికర పరిణామంగా చ ఎప్పుకోవాలి.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరచే కుట్ర

➢ మొదటి పేజీ తరువాయి

రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ÷యోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్ధాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో 15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల ఐటిడిఏల బలోపేతం

### ఒకరోజు కార్యశాలలో కేంద్ర డైరెక్టర్ సమీక్ష

హైదరాబాద్,ఏప్రిల్11 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఐటీడీఏల బలోపేత చర్యలపై కేంద్ర ప్రభుత్వం, గిరిజన మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ లోని మాసబ్ టాంక్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో కార్యశాల నిర్వహించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డా. వర్నాలి డేకా హాజరయ్యారు.సమావేశంలో ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియచేస్తూ డా. వి. సముజ్వల, సంచాలకులు, గిరిజన సాంస్కృతిక - శిక్షణా సంస్థ ఈ కార్యశాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుండి హాజరైన గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఎ అధికారులకు స్వాగతంపలికారు. ఐటీడీఏల ప్రస్తుత పరిస్థితి, వాటి బలోపేతం, విభిన్న రాష్ట్రాలలో అమలు అవుతున్న విధానాలలో తేడాలు, నిధుల వినియోగ విధానాలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఐటీడీఏల ద్వారా విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, మౌలిక వసతుల అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని భావించారు.గిరిజన ప్రాంతాలలో జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, యువతకు శిక్షణ, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ద్వారా యువతకు శిక్షణ అందించడం పై చర్చ జరిగింది. గిరిజన హక్కుల పరిరక్షణ, అటవీ హక్కుల చట్టం అమలు, భూమి సమస్యల పరిష్కారం, వలసల నియంత్రణ వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ జరిగింది. గ్రామ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. గిరిజన విద్యా అభివృద్ధిలో భాగంగా స్థానిక భాషలలో ప్రాథమిక విద్య, కెరీర్ గైడెన్స్, మరియు ఆశ్రమ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. కొన్ని ప్రాంతాలలో 100శాతం ఎస్సెస్సీ ఫలితాలు సాధించిన ఉత్తమ పద్ధతులను ఇతర ప్రాంతాలకు విస్తరించాలని నిర్ణయించారు. అంతేకాక, గిరిజన సహకార సంస్థల ద్వారా పెట్రోల్ బంకులు, ఎల్పీజీ, విత్తనాలు, ఎరువుల విక్రయ కేంద్రాల ఏర్పాటు, మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా జీవనోపాధి కార్యక్రమాల అభివృద్ధిపై చర్చించారు.

## ఆలస్యంగా ఇస్లామాబాద్ చర్చలు

దౌత్యం విఫలం అయితే పంథా మార్చుకుంటామన్న ట్రంప్

ఇస్లామాబాద్,ఏప్రిల్11 యూఎస్, ఇరాన్‌ల మధ్యఇ ఇస్లామాబాద్ వేదికగా చర్చలు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. చర్చలకు ముందే ఇరాన్ పలు షరతులు విధించిందన్న వార్తల నేపథ్యంలో దాదాపు ఐదు గంటల ఆలస్యంగా చర్చలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లో నిజాయతీ ఎంత ఉందో గమనిస్తుంటానని అన్నారు. చర్చల ఫలితం ఎలా ఉంటుందో తాను చెప్పలేనని కూడా అన్నారు. ఈ సందర్భంగా ఇరాన్‌పై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఇరాన్‌ను విఫలమవుతున్న దేశంగా అభివర్ణించారు. దౌత్యం విఫలమైతే యూఎస్ తన పంథాను పూర్తిగా మార్చుకుంటుందని అన్నారు. ఇరాన్‌తో మరింత కఠినంగా వ్యవహరించే అవకాశం ఉందని పరోక్షంగా సంకేతాలిచ్చారు. 'సమీప భవిష్యత్తులోనే హోర్ముజ్ తెరుచుకుంటుంది' అని కూడా చెప్పారు. హోర్ముజ్‌కు ప్రత్యామ్నాయాలు ఉన్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఇక యూఎస్‌తో తమ ప్రభుత్వ చర్చలు కొనసాగుతాయని ఇరాన్ ప్రభుత్వ మీడియాలోనూ వార్తలు వెలువడ్డాయి. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇస్లామాబాద్‌లో దిగాక కూడా వాన్స్ బృందం ఇరాన్‌తో చర్చలు ప్రారంభించలేదు. ఇరాన్ విధించిన షరతులు, పరస్పర అపనమ్మకం కారణంగా చర్చలు ఆలస్యంగా ప్రారంభమైనట్టు సమాచారం. నేరుగా చర్చలు జరపడం సాధ్యం కాని పక్షంలో పాక్ మధ్యవర్తిగా త్రైపాక్షిక చర్చలు జరిగే అవకాశం ఉన్నట్టు కూడా అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

## నర్మదాలో 11వేల లీటర్ల పాలు ఒలకబోత

### పర్యావరణవేత్తల ఆందోళన

భోపాల్,ఏప్రిల్1 మధ్యప్రదేశ్‌లోని సీహోర్ జిల్లా భైరూందా సమీపంలో నర్మదా నది తీరాన నిర్వహించిన ఓ ఆధ్యాత్మిక ఉత్సవం ఇప్పుడు వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. నది స్వచ్ఛతను కాపాడాలని ప్రార్థిస్తూనే, ఏకంగా 11,000 లీటర్ల పాలను నదిలోకి ఒంపడంపై పర్యావరణవేత్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భైరూందా ప్రాంతంలో గత 21 రోజులుగా భారీ ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుక ముగింపు సందర్భంగా నర్మదా నదికి 'దుగ్ధాభిషేకం' నిర్వహించా లని నిర్వాహకులు నిర్ణయించారు. ఇందులో భాగంగా.. ట్యాంకర్ల ద్వారా భక్తులు జయజయ ధ్వానాల మధ్య సుమారు 11,000 లీటర్ల పాలను నేరుగా నర్మదా నదిలోకి వదిలేశారు. నది స్వచ్ఛంగా ఉండాలని కోరుకుంటూ ఈ అభిషేకం చేశామని వారు చెబుతున్నారు. ఇదిలా ఉంటే.. నదిని పూజించడం వరకు బాగానే ఉన్నా, పాలను ఈ స్థాయిలో నీటిలో కలపడం వల్ల పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలు నీటిలో కలిగినప్పుడు అవి కుళ్ళిపోయే క్రమంలో నీటిలోని కరిగిన ఆక్సిజన్ వేగంగా తగ్గిపోతుంది. ఇది చేపలు, ఇతర జలచరాల మరణానికి కారణమవుతుంది. అంతేకాదు, పాలలో ఉండే సేంద్రియ పదార్థాల వల్ల నీటిలో హానికరమైన బ్యాక్టీరియా వృద్ధి చెంది, నీరు కలుషితం అవుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. నదులను పవిత్రంగా భావించడం భారతీయ సంస్కృతిలో భాగమే అయినప్పటికీ, ఆ పవిత్రతను కాపాడే క్రమంలో పర్యావరణానికి నష్టం చేకూర్చడం సరికాదని మేధావులు సూచిస్తున్నారు.

## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది

మహిళా బిల్లు ఆమోదంతో రాజకీయ అధికారం

బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

హైదరాబాద్,ఏప్రిల్11పార్లమెంట్‌లో నారీ శక్తి వందనం బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 16వ తేదీన ప్రవేశ పెట్టనున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్లుగా ఈ బిల్లు కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ బిల్లు అమలైతే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దక్కుతుందని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాలు పెట్టారని.. ఈనెల 16, 17, 18 తేదీల్లో సెషన్ జరగనుందని వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. గతంలో చాలామంది ఈ బిల్లు తేవాలని చూశారు.. తప్పు ఎవరి వల్ల అది సాధ్యమవ్వలేదని.. కానీ మోదీ ఈ బిల్లును సుసాధ్యం చేయనున్నారని అన్నారు. చట్టం చేయడమే కాదని.. అమలు చేయడంపైనా కసరత్తు జరుగుతోందని చెప్పారు. పార్టీకలతీతంగా ఈ బిల్లుకు మద్దతు పలకాలని సూచించారు. మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ఎంపీ డీకే అరుణ ఆకాంక్షించారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ.. ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తోందని ఉద్ఘాటించారు. చట్టసభల్లో కూడా మహిళలు ఉంటే ఆయా ప్రాంతాలు, రాష్ట్రాల్లో వారికి ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. ఆర్థిక, విద్య, ఉపాధి వంటి అన్ని రంగాల్లో తమ మార్క్ చూపిస్తారని వివరించారు.

# గోపనపల్లిలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

- నల్లగండ్ల డివిజన్ నాయకులు పల్లపు సురేందర్



నల్లగండ్ల డివిజన్ అక్షరం ప్రతినిధి ఏప్రిల్ 11: నల్లగండ్ల లో మహానీయులైన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా గోపన్‌పల్లి అంగన్‌వాడి పాఠశాల దగ్గర ఉన్న పూలే-అంబేద్కర్ విగ్రహాల వద్ద ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరుపటి జైపాల్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ జగదీష్ గౌడ్, ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగండ్ల డివిజన్ పల్లపు సురేందర్ నాయకత్వంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకున్నారు. సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు అర్పించి నివాళు లు అర్పించారు. అనంతరం స్థానిక యువకులు ప్రజలకు ఆయన ఆశయాలను వివరించి, సమాజంలో సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక రాజు నాయక్, హనుమంతు, రాజు, అనిల్, శ్రీశైలం, నాయకులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగించడానికి సంకల్పం వ్యక్తం చేశారు.

# నేడు కొత్తగూడ మండలంలో మంత్రి సీతక్క పర్యటన....

- చలివేంద్రాన్ని ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రిలి




మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 12(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో రేపు (ఆదివారం) రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పర్యటించనున్నారుమంత్రి పర్యటనలో భాగంగా కొత్తగూడ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంత్రి తన చేతుల మీదుగా ప్రారంభించనున్నారుమంత్రి రాకను పురస్కరించుకుని గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఈకార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు (పజలు తదితరులు పాల్గొన్నారు

# కోడూరులో అక్కమహంకళి, బీరప్ప-కామరతి, బుగ్గ పోచమ్మ విగ్రహాలకు జలాభిషేకం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 11:

మండలంలోని కోడూరు గ్రామంలో అంగరంగ వైభవంగా శనివారం జరిగిన వి గ్రహాల నగర సంకీర్తన కార్యక్రమంలో భాగంగా అక్కమహంకళి, బీరప్ప-కామరతి, బుగ్గ పోచమ్మ విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో భక్తులు జాలాభిషేకంతో పాటు పుష్పాభిషేకం, దాన్యభిషేకం చేసి భక్తి భావాన్ని చాటుకున్నారు. ఆదివారం జరుగనున్న అక్కమహంకాళి, బీరప్ప-కామరాతి, బుగ్గ పోచమ్మల విగ్రహాల ప్రతిష్టాపనతో విగ్రహాల మహోత్సవ కార్యక్రమం ముగియన ఉన్నది. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు గొరిగె పెద్దయాదయ్య, కర్రె రాములు, జోగు గట్టయ్య, గొరిగె భాస్కర్, చంద్రయ్య, యాదయ్య, కొలుపుల వెంకన్న, రేగు భాస్కర్, భూష కుమార్, వినోద్, బిక్షపతి, పూజారులు శనగల నాగరాజు శర్మ, భాస్కరవజ్జుల శ్రీనివాస శర్మ. భాస్కరవజ్జుల శేషంతయ్య, వాసు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ స్కిడ్ అయి యువకుడికి తీవ్ర గాయాలు



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 12(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సకాలంలో వైద్యం అందకపోవడంతో బాధితుడి పరిస్థితి విషమంగా మారినట్లు సమాచారం. కొత్తగూడ మండలంలోని ?చక్రాల తండ గ్రామానికి చెందిన మాలోతు శ్రీను (30) అనే యువకుడు ఎంచగూడెంలో తన పని ముగించుకుని, శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో బైక్‌పై ఇంటికి బయలుదేరారు. మార్గమధ్యలో కంకర్ రోడ్డుపై బైక్ అదుపుతప్పి శ్రీను కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయనకు శరీరమంతా తీవ్ర గాయాలయ్యాయి.?రోడ్డుపై గాయాలతో పడి ఉన్న శ్రీనును గమనించిన ఓ... బాటసారి వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు.



సమాచారం అందుకున్న వెంటనే 108 పైలట్ గోవర్ధన్, ఈఎంటీ మహేందర్ ఘటనా స్థలానికి చేరుకుని, బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించి స్థానిక కొత్తగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నైట్ డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడం గమనార్హం. అత్యవసర సమయంలో వైద్యులు లేకపోవడంతో బాధితుడి పరిస్థితి మరింత విషమించింది. చేసేదేమీ లేక 108 సిబ్బంది ఉన్నతాధికారుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం బాధితుడిని నర్సంపేట ఆసుపత్రికి తరలించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని, ఇలాంటి అత్యవసర సమయాల్లో ప్రాణాలు పోకముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

- బీసీ సంఘాల అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్

శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి ఏప్రిల్ 11 శేరిలింగంపల్లిలో సామాజిక విప్లవ జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని బిసి ఐక్యవేదిక బీసీ సంఘాల అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య కార్యాలయం వద్ద మహాత్మ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించి ఘనంగా నిర్వహించడం జరిగింది. మహాత్మ పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర సాతారా జిల్లాలో గోవిందరావు పూలే చిన్నబాయి దంపతుల కు జన్మించారు. ఆ నాటి కట్టుబాట్లకు సంస్థానా ధీశూల దౌర్జన్యాలకు భరించి బానిసత్వ పేదలు అష్ట కష్టాలుబ్రతుకుల్లో ఉన్న సమయం జ్యోతిరావు పూలే రూపంలో ఒక సామాజిక విప్లవ ఉద్యమ వీరుడు జన్మించడం గొప్ప విశేషం మహాత్మ పూలే తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కి స్వయంగా చదువు చెప్పి మహిళలకు ముఖ్యంగా ఉన్న దౌర్జన్య రూపం, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టి అందరూ ఆడపిల్లలు కూడా చదువుకునాలనీ సావిత్రిబాయి పూలేను మొట్టమొదటి ఉపాధ్యాయ మహిళగా తీర్చిదిద్ది చదువు నేర్పించి మహిళలకు అంతవరకు చదువు అనేది లేకుండా చేసిన సంస్థానా ధీశూల బ్రిటిష్ వాళ్ల దౌర్జన్య కాండ అదే విధంగా ముస్లిం రాజులకు కూడా ఎదురు తిరిగి పోరాడి ఆడపిల్లలకు చదువు చెప్పిన ఘనత పూలే భార్య మహాత్మ పూలే కి దక్కుతుంది. అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం కూడా భారతదేశంలో కులం పేరుతో మతం పేరుతో పేదరికంతో మగ్గుతున్న ప్రజలు దాన్ని ఈడ్చుకుంటూ ఉంటే మన నాయకులు విద్య వైద్యం రాజకీయ సామాజిక ఆర్థిక ఎలాంటి న్యాయం జరగకుండా కేవలం డబ్బున్న వాళ్ళే అధికారం ఉన్నవాళ్లే దోచుకుని దాచుకుని జీవిస్తున్నారు సామానత్వ పోరాటంలో సంఘసంస్కర్త మాత్మ జ్యోతి రావు పూలే ని జ్ఞాపకం తెచ్చుకుంటూ ఉద్యమిద్దాం రండీపోరాటం చేద్దాం అధికారం సాధిద్దాం అన్నిటికీ నిలబడదామని రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లయిన పేద బడుగు బలహీన వర్గాలైన బహుజనులకు విద్య వైద్యం కనీస అవసరాలకులను నోచుకోలేని చేతినిండా పని కడుపునిండా అన్నం అనే సిద్ధాంతంతో ఎంతోమంది సామాజిక విప్లవకారులు ముందుకు వచ్చిన నక్సలైట్ల రూపంలో ఉన్న పేదల కోసం పోరాడిన వాళ్ళని కూడా మట్టు పెట్టడం అనేది జరుగుతుంది కాబట్టి బహుజనులారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదర సోదరీమణులారా ముందుకు రండి మహాత్మా జ్యోతిరావు పూలే యొక్క అడుగుజాడల్లో ఆయన చూపిన దారిలో ఐక్యమత్యంగా పోరాడి ఏకమై



అధికారం సాధిద్దాం మన ఓట్లు మనం వేసుకుందామని బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు సాయన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కొంటుముకుందం మాజీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సలహాదారు కృష్ణమోహన్ మరియు బిసి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ యువజ న అధ్యక్షుడు కొంటూ సుమన్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ హరికృష్ణ చారి, మాధవరావు ముఖ్య సలహాదారు కృష్ణమోహన్, ఎండి కమర్ పాషా, మాధవరావు, పెద్దలు నాయకులు తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే యొక్క జన్మదినాన్ని గొప్పగా ఘనంగా జ్యోతిరావు పూలే అమరే జ్యోతిరావు పూలే బాటలో ఉద్యమిథం నినాదాలతో జరుపుకున్నారు కొంటూ సుమన్ తన సందేశంలో యువతకు పిలుపునిస్తూ మనకు ఈ కాలంలో కూడా జరుగుతున్న అన్యాయాలు ఎదిరించి అధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడుదాం అని పిలుపునివ్వడం జరిగింది.

# అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతీ రావ్ పూలే జయంతి



చోప్పదండీ/ కరీంనగర్, ఏప్రిల్ 11 (అక్షరం న్యూస్ )

మహాత్మా జ్యోతి రావ్ పూలే 199 వ జయంతి ఉత్సవ వేడుకలు

ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం చొప్పదండి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్పర్సన్ వడ్లూరి సరిత హాజరై జ్యోతి రావ్ పూలే సమాజంలోని అసమతలపై పోరాడి మహిళ విద్య అభివృద్ధి కొరకు తన సొంత భార్య అయిన సావిత్రి బాయి పూలే కి విద్య ను నేర్పి మహిళల విద్య కోసం పాఠశాలలు ఏర్పాటు చేసిన గొప్ప మహనీయుడు అని కొనియారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ కొత్తూరి మహేష్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు కడారి గంగరాజు , ప్రధాన కార్యదర్శి కళ్లేపల్లి అరవింద్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి చింటూ,అదే విధంగా కౌన్సిలర్ లు కనమళ్ళ రాజశేఖర్ , రాజన్నల రాజు, గుర్రం సుజిత్ రెడ్డి,,పిట్టల వెంకటేష్, మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్, నాయకులు, ఉద్యోగ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 11 అక్షరం న్యూస్ :

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మన్నాల రాహుల్ కుటుంబాన్ని శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఇటీవల రాహుల్ తండ్రి సాయిలు అకాల మరణం చెందాడు. సాయిలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, మండల పార్టీ అధ్యక్షుడు శంఖేషి. రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ,కార్పొరేటర్ రాజా గౌడ్, గ్రామ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్, సందేవెన కుమార్,పానగంటి వీరేశం, దామెర.శ్రీనివాస్, కొవ్వూరి సురేష్, ముడుసు నర్సయ్య, బండ్ర శంకర్,రమేష్, మన్నాల సతీష్పాల్గొన్నారు.

## రామగిరి నంబమ్మ కన్నం బొందయ్య జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు

- మండుటెండల్లో ప్రయాణికులకు చలివేంద్రం -- సేవా తపనకు నిలువెత్తు నిదర్శనం
- గత ఐదు సంవత్సరాలుగ సేవా కార్యక్రమాలు
- ప్రజాసేవలో మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 11 అక్షరం న్యూస్ ::

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని ముస్త్యాల గ్రామంలో మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. మండుటెండల్లో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గోదావరిఖని--మంథని ప్రధాన రహదారిపై గత ఐదు సంవత్సరాలుగా, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు.మంథని--కాళేశ్వరం మార్గంలో రోజూ వందలాది మంది ప్రయాణించే ఈ రహదారిపై తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన లావణ్య, వెంటనే స్పందించి చలివేంద్రం ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమంరామగిరి నంబమ్మ, కన్నం బొందయ్యల జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ఈ సేవా కార్యక్రమం ద్వారా వారికి ఘన నివాళి అర్పించినట్టయింది. సేవలో ముందుండే నాయకత్వంప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపడంలో లావణ్య ఎప్పుడూ ముందుంటారని గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు. ఎండల తీవ్రత మధ్య దాహార్తిని తీర్చేందుకు చేసిన ఈ ప్రయత్నం, ఆమె ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను మరోసారి స్పష్టం చేసింది. ప్రశంసల వర్షం,ఈ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు అభినందిస్తూ, లావణ్య సేవా తపనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే నాయకురాలిగా ఆమెకు మరింత పేరు ప్రతిష్ఠలు రావాలని ఆకాంక్షించారు.

## మున్సిపల్ కార్మికుల నుండి సంఘీభావ నిధి వసూలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఏప్రిల్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: తెలంగాణ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏప్రిల్ 6 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్‌లో భాగంగా, ఎన్టిపిసి-మేడిపల్లి ప్రాంతంలో పనిచేసే మున్సిపల్ కార్మికుల నుండి సంఘీభావ నిధిని వసూలు చేశారు. ఈ కార్యక్రమాన్ని సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కులం, మతం, ప్రాంతం, లింగభేదం వంటి అంశాలు కార్మిక వర్గ ఐక్యతకు ఆటంకంగా మారుతున్నాయని పేర్కొన్నారు. అన్ని రకాల దోపిడీ, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడుతూ కార్మిక హక్కుల సాధనకై సిఐటియు కృషి చేస్తుందని తెలిపారు.సేకరించిన నిధిని జిల్లా కమిటీ ద్వారా రాష్ట్ర కమిటీకి పంపించి, అక్కడి నుంచి వివక్ష వ్యతిరేక పోరాటాలు చేస్తున్న సంఘాలకు అందజేస్తారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. బిక్షపతి, కమిటీ సభ్యులు గీట్ల లక్ష్మారెడ్డి, లక్ష్మయ్య, సూర్య, లక్ష్మణ్, లక్ష్మి, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మహనీయులను అర్థం చేసుకుంటేనే చరిత్ర సృష్టిస్తం...

- అవమానం..బానిసత్వం రూపుమాపేందుకే నా పోరాటం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్





రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 11 అక్షరం న్యూస్:

అట్టడుగు వర్గాల కోసం ఆనాడే ఆలోచన చేసిన మహనీయులను అర్థం చేసుకోకపోతే చరిత్ర సృష్టించలేమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహనీయుల మాసోత్సవాల్లో బాగంగా శనివారం రామగిరి మండలం సెంటనరీ కాలనీలో మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి దీక్షాపరులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను చూడకపోయినా చిన్నప్పటి నుంచే న్యాయబద్దంగా సమాజం కోసం భవిష్యత్ కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. 1998లో తనకు అవమానం అంటే అర్థం అయిందని, దౌర్జన్యం, గుండాయిజం అంటే మంథనిలోని క్రీడామైదానంలో చూశానని తెలిపారు. ఎక్కడి నుంచే క్రికెట్ చూసేందుకు వచ్చి గ్రౌండ్‌లో నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని మంథనికి చెందిన మరో వ్యక్తి మధ్యలో ఆపి కొడుతుంటే చూసి ఇంత అన్యాయమా అని బాధలో ఆలోచన చేసి అవమానం బానిసత్వాన్ని రూపుమాపేందుకు నియోజకవర్గంలో యుద్ధం మొదలుపెట్టానని అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే, డా బీఆర్ అంబేద్కర్‌ల గురించి 2011లో శంకర్‌లాల్ ద్వారా తెలుసుకుని అర్థం చేసుకుని ఆనాటి నుంచి ఇప్పటి వరకు వారి ఆశయాల కోసం పనిచేస్తున్ననని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాతనే మహనీయులను వాడుకుంటున్నరని మాట్లాడుకుంటున్నారని, కానీ 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 2015లోనే జ్యోతిబా పూలే క్యాంస విగ్రహం ఆవిష్కరణ చేశామని, రాష్ట్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం ఇక్కడే మొదటిదని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన మరుసటి సంవత్సరం నుంచే మహనీయుల మాసమని ప్రచార కర్యక్రమం నిర్వహించినట్లు ఆయన గుర్తు చేశారు. చాలా మంది ఇప్పటి వరకు అనుకుంటూనే ఉన్నరని మహనీయుల గురించి ఎంత చెప్పినా పుట్ట మధు ఓడిపోయాడని చులకనగా చూస్తూ అపహాస్యం చేస్తున్నరని, కానీ మహాబారతంతో అర్జునిడి లక్ష్యం ఏవిధంగా ఉంటుందో అదే విధంగా తనకు అంతిమ విజయం కన్పిస్తుందన్నారు. ఓటమిలో కూడా గెలుపును చూశానన్నారు. మహనయుల చరిత్ర చెప్తున్నం కనుకనే నిన్నటి వరకు ఉచితంగా ఓట్లు దండుకుని గెలిచిన మంథని ఎమ్మెల్యే ఈనాడు వేయి రూపాయలుపెట్టి ఓట్లు కొంటున్నాడని అయన అన్నారు. ఆనాడు కాన్సీరాం పదేపదే ప్రభుత్వాలను కూలదోస్తున్నరని అడిగితే ఎన్నిసార్లు ఎన్నికలకు వస్తే అన్నిసార్లు నా సమాజానికి పైసలు వస్తయని సంతోషపడ్డడని, అలాగే ప్రస్తుతం తాను సంతోషపడుతున్నానని అన్నారు. పదేండ్లు మనం అధికారంలో ఉన్నం ఓసీలకు, మన కులాలకు వ్యతిరేకమని కొందరు పిచ్చికుతలు కూస్తున్నరు కానీ పదేండ్లలో ఏ ఒక్క అగ్రవర్ణాన్ని ఇబ్బంది పెట్టని చరిత్ర చూపామన్నారు. ఈనాడు సమాజం ద్వంసమైతాందని, లారీల కింద పడి చనిపోయిన వారిని ఆ కుటుంబం రాకముందే పోస్టుమార్టం రూంలో పడేస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ కులాలకు వ్యతిరేకం కాదని, మహాత్మపూలే, అంబేద్కర్‌లాంటి మహనీయుల పోరాటానికి అగ్రవర్ణాలే బ్యాక్ గ్రౌండ్‌గా నిలిచారని, పోరాటం చేసే ప్రతి వ్యక్తికి బ్యాక్ గ్రౌండ్ ఉండి ముందుకు నడిపిచ్చిన వాళ్లు అగ్రవర్ణాలే అని అన్నారు. వందల సంవత్సరాల ముందు నుంచి చైతన్యవంతులు, ఆలోచన పరులు, సమాజాన్ని మేలు కొలుపాలనే వారు ఉంటరని, ఆనాడు పూలేకు అంబేద్కర్‌కు సహకారం చేసింది బ్రాహ్మణులేనని, తనకు ఈనాడు సహకారం అందించేది బ్రాహ్మణులే అని అన్నారు. గతం నుంచి ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ఇచ్చినా, ముందుకు తీసుకెళ్లాలని ఆశించినా వెనుకబడే ఉన్నామని దానికోసమే ఈ పోరాటమన్నారు. మంథని నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే మన సమాజం గురించి ఏనాడు ఆలోచన చేయలేదని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆలోచన చేయలేదన్నారు. రాజ్యాంగం ఎప్పుడైతే మనకు అర్థం అయిందో, ఎప్పుడైతే ఏ విధంగా దేశాలు ముందుకు వెళ్తున్నయ్, నియోజకవర్గాలు ముందుకెళ్తయో అర్థం కావడం మూలంగానే వాళ్ల గురించి మాట్లాడుతున్నామే కానీ వాళ్లతో భూమస్యలు లేవు కుటుంబపంచాయతీ లేదు, ఆస్తుల సమస్యలేదని కేవలం మా ఓట్లు వేసుకున్న మీరు మా గురించి మా సమాజం గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదనే పోరాటం చేస్తున్నామన్నారు. ఓడేడ్ గ్రామంలో ఓ యువకుడు స్టాఫ్ట్‌వేర్ ఉద్యోగం నుంచి తొలగించడంతో తీవ్ర మనస్థాపానికి గురై తన కుటుంబానికి అండగా నిలువలేకపోతున్నానని చనిపోయాడని, అందుకు కారణం మనం ఓటు వేసి గెలిపించిన నాయకులు కాదా అని ప్రశ్నించారు. మానీఫెస్టో రాసి అందులో పొందుపర్చిన ఒక్క అంశాన్ని అమలు చేయకుండా 370హామీలను పూర్తి చేసినని అబద్దాలు చెప్తున్నాడని ఆయన వివరించారు. దీనిపై ప్రశ్నించే తత్వం రాకపోతే వెనుకబడే ఉంటామన్నారు. బీసీలు మహనీయుల చరిత్ర ఎప్పటి వరకు వినరో అప్పటి వరకు చరిత్ర సృష్టించరన్నారు. అలాగే ఎస్సీలను ప్రేమించకుండా కలుపుకుని పోనంత వరకు మనం కిందకే పోతామన్నారు. ప్రతి బీసీ పూలే చరిత్ర వినాలని ఆయన పిలుపునిచ్చారు. ఆనాడు పూలేను గురువుగా స్వీకరించి అర్థం చేసుకున్నడు కనుకనే అంబేద్కర్ అంత గొప్పవాడయ్యారన్నారు. ఈనాడు బీసీల్లోని కులాలను వేరు చేసుకుంటూ పటేల్, గౌడ్, ముదిరాజ్, యాదవ్ అంటూ జెట్కాలు పెట్టుకుంటున్నామని, ముందు ఆ జెట్కాలను పెట్టుకోవడం మానుకోవాలన్నారు. కేవలం బీసీలు అంటే అన్ని కులాలను కలుపుకుపోవాలే కానీ అందులో విభజన చేసుకోవద్దన్నారు. కులాల పేరుతో మనల్ని విభజించారని, మనలో వైషమ్యాలు పెంచారని ఆయన గుర్తు చేశారు. మాలమాదిగలు, బీసీలను కలువకుండా చేసిన చరిత్రను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాను ఈనాడు ఏ కుల సంఘ మీటింగ్‌కు వెళ్లడం లేదని, కేవలం బీసీల మీటింగ్ అంటేనే వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఆనాడు బీసీలకు రిజర్వేషన్‌లు ఉండాలని కోరుకున్న అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ మనకు దూరం చేసిందని, ఒక్కవర్గానికి చెందినవారని ప్రచారం చేసిందన్నారు. అంబేద్కర్ రిజర్వేషన్‌ల పుణ్యాన ఈనాడు ఎస్సీలు అసెంబ్లీ, పార్లమెంట్‌లో కూర్చుంటరనే విషయాన్ని బీసీలు గుర్తించాలన్నారు. ఆనాడు అంబేద్కర్‌ను అర్థం చేసుకుని ఆయన వెంట ప్రయాణం చేసి ఉంటే ఇప్పటికే గొప్పగా ఎదిగివాళ్లమని అన్నారు. నియోజకవర్గంలో 40ఏండ్లు ఒక కుటుంబం ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న మనల్ని విడగొట్టి వాళ్ల రాజ్యం ఏలుతాండ్లని, రెండున్నర ఏండ్లలో అన్న తర్వాత తమ్ముడికి పదవి వచ్చిందే తప్ప మరొకరికి పదవులు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహనీయుల చరిత్ర చెప్పడం మూలంగానే కాంగ్రెస్‌పార్టీలో ఐదు, పదిశాతం మందికి పదవులు ఇచ్చి గౌరవిస్తున్నారనే విషయాన్ని చాటి చెప్పాలన్నారు. బీసీలు మహనీయుల చరిత్రను అర్థం చేసుకోవాలని, ఆ దిశగానే తన పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మహిళ విద్యాభివృద్ధికి ఎంతో కృషిచేసిన

# మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే

- ఆర్జీ- 3 జిఎంలు
- ఆర్.జి-3, ఎ.పి.ఎ ఏరియా లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వేడుకలు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 11 అక్షరం న్యూస్

మహాత్మా జ్యోతిరావు పూలే మహిళా విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో శనివారం జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ముందుగా సెంటినరీ కాలనీ లోని మార్కెట్ కూడలి వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జిఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.తదుపరి కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతితో పాటు, అంటరానితనం రూపుమాపడానికి అహర్నిశలు కృషి చేశారని, వారు సమాజాభివృద్ధి కోసం చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆ రోజుల్లోనే బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి మహిళా విద్యాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ, వారి బాటలో నడవాలన్నారు.ఎస్వోటు జిఎం బి.వి.సత్య నారాయణ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, బిసి ఉద్యోగుల సంఘం నాయకులు కె.ఐలయ్య, బెల్లం శ్రీనివాస్, ఒబిసి ఉద్యోగుల సంఘం నాయకులు నాగెల్లి సాంబయ్య, ఇసంపెల్లి రమేష్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాల అధిపతులు బి.టి.మురళీ కృష్ణ, రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, సి.జె.సురేఖ, రవి చరణ్, సునీల్ ప్రసాద్, షబ్బీరుద్దీన్, తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే..

- బిజెపి రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మహాత్మా జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి సందర్భంగా గోదావరిఖని పట్టణంలో బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పూలే విగ్రహానికి పూలమాలలు వేసిఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహా సంస్కర్తగా నిలిచారని పేర్కొన్నారు. బాలికల విద్యకు శ్రీకారం చుట్టి, మహిళల అభివృద్ధికి తొలి పాఠశాలలను ప్రారంభించడం ద్వారా సమాజంలో గొప్ప మార్పుకు నాంది పలికారని తెలిపారు. అలాగే, రైతుల సమస్యలు, కార్మికుల హక్కులు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. పూలే గారు స్థాపించిన సత్యశోధక సమాజం ద్వారా సమానత్వం, న్యాయం, మానవత్వం వంటి విలువలను సమాజంలో విస్తరించారని పేర్కొన్నారు. మహిళా సాధికారత, విద్యా విస్తరణ, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని అదే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని సంధ్యారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎమ్మెస్ నాయకులు యాదగిరి సత్తయ్య మరియు బీజేపీ జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, ఊరగొండ అపర్ణ నాయకులు క్యాతం వెంకటరమణ, సులువ లక్ష్మీనర్సయ్య, పంగ రవి,వెల్తూరి రజిత – రాజయ్య, జక్కుల పద్మ ప్రవీణ్,అంకరి భరత్,గంగరాజు, బియ్యాల మహేందర్,పరకాల మురళి, జక్కన బాలు, మీస వికాస్, హనుమాండ్ల వెంకటేష్,శిలారపు కళ్యాణ్, ఏరుకొండ తిరుపతి,అల్చేరి గౌరీ శంకర్, బుంగ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ నియంత్రణ చట్టం పై అవగాహన



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ –11 (అక్షరం న్యూస్)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఔషధ( మెడిసిన్) నియంత్రణ మరియు పంపిణీ కార్యక్రమంపై సిరిసిల్ల పట్టణంలోని కెమిస్ట్రీ భవనంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత అధ్యక్షతన ఔషధ నియంత్రణ అధికారి అడిషనల్ డైరెక్టర్ రాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి రజిత మాట్లాడుతూ మెడికల్ షాపుల యజమానులు మరియు ఫార్మసిస్టులు డాక్టర్ రాసిన మందుల ప్రేక్షిప్షన్ లేకుండా గర్భస్రావ మందులు ఇచ్చిన ఔషధనా నియంత్రణ చట్టం ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని వారి లైసెన్సును సీజ్ చేస్తామన్నారు. మత్తు పదార్థాలు, నిద్ర మాత్రలు కూడా డాక్టర్ సిఫారసు లేకుండా అమ్మకూడదని ప్రైవేట్ ఆస్పత్రిలో యజమానుల మందుల షాపులకు మరియు జిల్లాలో గల మెడికల్ షాపులకు ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. మోతాదుకు మించి మందులు వాడిన, డాక్టర్ పిక్స్రెప్షన్ లేకుండా నొప్పి నివారణ మాత్రలు మరియు నిద్ర మాత్రలు వాడిన శరీరంలోని కాలేయము, మూత్రపిండాలు చెడిపోతాయని అలాగే మానసిక సమస్యలు వస్తాయని, చిన్నపిల్లలకు మందులను దూరంగా ఉంచాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్, డాక్టర్ రామకృష్ణ, మరియు మందుల షాపుల యజమానులు, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.



# గోదావరిఖనిలో ఘనంగా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖనిలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలు శనివారం వైభవంగా రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వాగత ఉపన్యాసం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపల్లి సతీష్ చెప్పగా సభ అధ్యక్షత కోదండ రామాలయ కమిటీ చైర్మన్ కార్పొరేటర్ బీసీ సంఘాల నాయకులు గట్ల రమేష్



వహించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, మక్కాన్ సింగ్ సేవాసమితి చైర్మన్ మనాలి ఠాగూర్ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేశారు కార్యక్రమంలో అతిధులుగా కార్పొరేటర్లు దూళికట్ట సతీష్, దాసరి సాంబమూర్తి, బాలసాని తిరుపతి గౌడ్, వెంగళ బాబు, బాబుమియా, కౌటం సతీష్, కొమ్ము వేణు,నాగరాజు, ముస్తఫా, వివిధ రాజకీయ కుల సంఘాల నాయకులు కందుల సంధ్యారాణి, కాలువలింగస్వామి ,తిప్పారపుశ్రీనివాస్ ,సిఐటియు రాజిరెడ్డి, గొర్రె రమేష్, కొంకటి లక్ష్మణ్, మైస రాజేష్, కోటగిరి పాపయ్య, తోడేటి శంకర్ గౌడ్, కలువల రంజిత్ పర్లపెల్లి బాబు, డేవిడ్, కనుకుంట్ల సమ్మయ్య, గడ్డం తిరుపతి తదితరులు పాల్గొని మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారు బడుగు బలహీన వర్గాల కోసం అనేక రకాల కృషి చేశారని వారు 1827 ఏప్రిల్ 11న జన్మించి ఎ ా ం ు మరణించేంతవరకు కూడా ప్రజల బంగారు భవిష్యత్తు కోసం క్రుషి చేశారని అనేక విద్యాలయాలు స్థాపించారని తన భార్య సావిత్రి బాయ్ పులే కు విద్య నేర్పించి మహిళలందరును విజయవంతంలు కావాలని కోరుకున్నారని మొట్టమొదటిసారిగా తన భార్యతో కలిసి 1848 లో విద్యాలయం స్థాపించారని బొంబాయిలో మహాత్మ జ్యోతిబాపూలేకు ప్రజలే మహాత్మ అనే బిరుదును అందించారని ప్రజల నాయకునిగా సంఘ సంస్కర్తగా ప్రజల హృదయాల్లో నిలిచి పోయారని ఆ మహాను భావులను ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గద్దెల శశిభూషణ్ , పెగడపల్లి నారాయణ, బూడిద మహేందర్, పంజా అశోక్, పుల్లూరి మహేందర్, బోట్ల స్వామి, జిల్లాల శ్రీనివాస్, దొమ్మడి శేఖర్, గొర్రె నర్సింగరావు, బూడిద సమ్మయ్య, సురేష్, చిరంజీవి, వివిధ రాజకీయ పార్టీల కుల సంఘాల నాయకులు నిమ్మకాయలు ఏడుకొండలు , శేఖర్, కరీం, తోకల ప్రశాంత్, భరత్, గఫర్ , భూషణ్ గౌడ్, విజయ్ అధిక సంఖ్యలో ప్రజలు నాయకులు పాల్గొన్నారు



# ఎన్టిపిసిలో సామాజిక న్యాయ సాధన పోరాట సంఘీభావ నిధి వసూలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి గేట్ నెంబర్ 2 వద్ద శనివారం సామాజిక న్యాయ సాధన క్యాంపెన్లో భాగంగా సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమ సహాయ నిధిని వసూలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ బిక్షపతి మరియు యూనియన్ ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, 2026 ఏప్రిల్ 6 సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బీటీ రణధీవే వర్ధంతి నుండి ఏప్రిల్ 15 వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ క్యాంపెన్లో భాగంగా సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బి టి రణదీవే వర్ధంతి, జ్యోతిరావు పూలే జయంతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వంటి మహనీయుల జన్మదిన/ వర్ధంతి సభలతో పాటుగా సెమినార్లు, సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. సామాజిక ఉద్యమ సహాయ నిధిని వసూలు చేయాలి. దానిలో భాగంగానే ఎన్టిపిసి గేట్ నెంబర్ 2 వద్ద సామాజిక ఉద్యమ నిధి ? 3313/– వసూలు. చేశామని చెప్పారు ఈ నిధిని సిఐటియు జిల్లా కమిటీ ద్వారా రాష్ట్ర కమిటీకి పంపిస్తామని అన్నారు. ఈ సామాజిక ఉద్యమ నిధిని సామాజిక వివక్షతలు కు వ్యతిరేకంగా పోరాడుతున్న సంఘాలకు సంఘీభావ నిధిని ఇవ్వడం జరుగుతుంది. ఈ సంఘీభావం నిధికి విరాళాలు ఇచ్చిన కార్మిక లందరికీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, జిల్లా కోశాధికారి ఎం రామాచారి, రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు దండ రాఘవరెడ్డి, ఎండి షమీం, వడ్లాల శ్రీనివాస్ , కృష్ణ కుమార్, కుమార్, రాజమల్లు, సంతోష్ , సంపత్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో బల్దియా నైట్ వాచ్మెన్ మృతి

- చిన్నప్పుడే ఒక కంటి చూపును కోల్పోయిన వైనం
- ఉన్న ఒక్క కన్నును సైతం మరొకరికి వెలుగులు పంచడానికి దానం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వాచ్మెన్ గా పని చేస్తున్న ఇందారపు రాయపోషం(60), గోదావరిఖని లోని కాకతీయ నగర్ లో నివాసం ఉంటున్నాడు. ఇతనికి భార్య సమ్మక్క, కొడుకులు, కోడళ్ళు ప్రశాంత్ – పద్మ, కుమారస్వామి – జ్యోతి, కూతురు, అల్లుడు సత్యవతి – శ్రీనివాస్ తోపాటు మనమండ్లు , మనమరాళ్ళు ఉన్నారు. ఈనెల 10న నైట్ డ్యూటీ కోసం ఆఫీస్ కు వచ్చిన రాయపోషం, తోటి ఉద్యోగితో కలిసి బస్టాండ్ సమీపంలో టీ తాగడం కోసం అతని బైక్ పై వెళు ్తండగా, మున్సిపల్ టీ జంక్షన్ లో కారు డీ కొనడంతో రాయపోషం తలకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స పొందుతూ జీజీహెచ్ ఆస్పత్రిలో మృతి చెందాడు.



### విషయంలోనూ.. మానవత్వం...

రాయపోషంకు చిన్నప్పుడే ఒక కంటి చూపును పూర్తిగా పోయింది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వాచ్మెన్ గా పని చేస్తున్న రాయమల్లు, విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలిచాడు. రాయపోషం అకాలమరణంతో కుటుంబ సభ్యులను వి షా ద ం లో కి నెట్టింది. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు రాయపోషంకు ఉన్న ఒక్క కన్నును కూడా సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు సూచన మేరకు శనివారం దానం చేయడానికి అంగీకారం తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో సేకరించిన కార్నియాలను హైదరాబాద్ కు తరలించారు.

### నివాళులర్పించిన అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు...

రాయపోషం పార్థీవ దేహాన్ని బల్దియా డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ తోపాటు కార్మిక సంఘాల ప్రతినిధులు మురళీధర్ రావు, వై.యాకయ్య, గౌస్, వేల్పుల రాయమల్లు తదితరులు శనివారం సందర్శించి నివాళులర్పించారు. దహన సంస్కారాల కోసం బల్దియా అధికారులు రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం వారి స్వగ్రామం తాడిచర్ల కు పార్థీవ దేహాన్ని తరలించి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

### కుటుంబాన్ని అభినందించిన ప్రతినిధులు..

విషాదంలో కూడా ఒక ఆంధునికి చూపును ప్రసాదించడానికి రాయపోషం ఒక కంటి కార్నియాను దానం చేసిన కుటుంబ సభ్యులను నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, ఎస్టాబ్లిష్మెంట్ సూపరింటెండెంట్ పబ్బాలా శ్రీనివాస్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే ఎస్ వాసు, వెల్ది కవిత అనంతరాములు తోపాటు లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి.మల్లికార్జున్, కజాంపురం జయప్రద రాజేందర్ తదితరులు అభినందించారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 11/అక్షరం న్యూస్: ద

ఎల్లారెడి మున్సిపల్ పరిధిలోని 5 వార్డు గండిమాసానిపేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనం గా జరుపుకున్నారు పాఠశాల ఆవరణ లో ప్రాధానోపాధ్యాయురాలు రేణుక సహోపా ద్యాయుడు వెంకటయ్య విద్యార్థులతో కలి సి జ్యోతిరావుపూలేచిత్రపటానికి పూలమా లవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు

## బాల వికాస ద్వారా వాటర్ ప్లాంట్ సర్పంచ్ సతీష్



ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 11(అక్షరం న్యూస్)

ఓదెల గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు బాలవికాస ఆధ్వర్యంలో శుద్ధి నీటి కేంద్రానికి స్థలం పరిశీలన కోసం ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ప్రసన్ రెడ్డి వారి బృందం గ్రామాలలో పర్యటించి స్థలం పరిశీలించారు ఈ సందర్భంగా శుద్ధమైన మంచినీటి సౌకర్యం అందించేందుకు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ అన్నారు బాల వికాస్ వాటర్ ప్లాంట్ కోసం గత కొద్దిరోజులుగా బాలవికాస్ వారిని సంప్రదించి వినతి పత్రం ఇవ్వగా గ్రామ అవసరాల నిమిత్తం 2 బాలవికాస్ వాటర్ ప్లాంట్ లు కావాలి అని అడగగా బాలవికాస్ శుద్ధినీటికేంద్రం స్థల పరిశీలన కోసం ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ప్రసూన్ రెడ్డి ఓదెల మండల కేంద్రంకు వచ్చి త్వరలో ఓదెల గ్రామంలో 2 బాలవికాస్ వాటర్ ప్లాంట్ లను మంజూరు చేస్తామని వాటికి తగిన విధంగా గదులు సిద్ధం చేసుకోవాలి అని నీటి సౌకర్యం కల్పిస్తే వాటర్ ప్లాంట్ కు నీటి సామర్థ్యం కు తగినంత ఏర్పాట్లు చేస్తే త్వరలో ఓదెల లో బాల వికాస్ నుండి వాటర్ ప్లాంట్ మంజూరు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ వార్డ్ సభ్యులు ముద్దసాని కిరణ్, చింతం తిరుపతి,దూలం సదానందం ప్యాక్ మార్కెట్ డైరెక్టర్ చింతం కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి కి అభినందనల వెల్లువ

- టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తిక్




శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి ఏప్రిల్ 11:

తెలంగాణ రాష్ట్రంకి చెందిన రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన నేపథ్యంలో ఒకటి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మనుసింగ్ ని ఎంపిక చేయగా మరో స్థానం కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేశారన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ అనేక కీలక అంశాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడు ప్రజా ప్రభుత్వ సలహాదారుడి గా బాధ్యతలు నిర్వహిస్తున్న వేం నరేందర్ రెడ్డి ని ఎంపిక చేసిన సందర్భంగా ఆయన తనకు పార్టీలో అత్యంత సన్నిహితులైన పార్టీ ముఖ్య నేతలతో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఎం.పి వేం నరేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి శేరి లింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తిక్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో తెలంగాణ ప్రాంతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి పాలనను గుర్తు చేసుకున్నారు. నగర ప్రజల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు అందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐఐఐటీ జంక్షన్ వద్ద నిర్మిస్తున్నా అండర్ గ్రౌండ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం దేశ రాజధాని ఢిల్లీ లో మరియు పెద్దల సభలో వేం నరేందర్ రెడ్డి కీలకంగా మారుతారన్న అభిప్రాయం బలంగా వ్యక్తం చేశారు.

## సామాజిక తత్వవేత్త నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే


- ఐలయ్య యాదవ్



ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 11(అక్షరం న్యూస్ )

జ్యోతిరావు పూలే సామాజిక తత్వవేత్త నవయుగ వైతాళికుడు అని ఆయన ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని కొలనూరు లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య ఆధ్వర్యంలోఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూజ్యోతిరావు పూలే బడుగు , బలహీన వర్గాల ఆశాజ్యోతి ,సామాజిక తత్వవేత్త , నవయుగ వైతాళికుడుమహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు 199 వ జయంతి వేడుకలను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అదేవిధంగా జ్యోతిరావు పూలే1827 ఎప్రిల్ 11న జన్మించిన పూలే కుల వివక్షపై అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త అని బడుగు , బలహీన వర్గాల హక్కుల సాధనకై పరితపించిన యోధుడు అని అణగారిన వర్గాల అభ్యున్నతికి , మహిళా సాధికారతకు పాటుపడిన ధీరుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు...స్త్రీ అంటే వంటిటి కుందేలు అని భావించే ఆరోజులో పూలే ఆడపిల్లల చదువుల కొరకు పోరాడారు అని తన సతీమణి సావిత్రి బాయి పూలే విద్యనభ్యసించిడానికి స్వయంగా ప్రోత్సాహించారు అని అన్నారు...అలాగే అంటరాని తనం అమానుషం అని కుల మత రహిత సమాజం కోసం ఎంతో కృషి చేశారు అని కొనియాడారు...ఎక్కడ కులం పేరిట , మతం పేరిట అసమానతలు లేకుండా సమమాజం ఉంటుందో అక్కడ అభివృద్ధి సాధ్యమని చాటి చెప్పిన ఆ మహనీయుని జయంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా సంతోషకరమని అన్నారుఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ పటేల్,సాతూరి రాజేశం, కుంచంమల్లయ్య, రాపోలు హనుమంతరావు, కర్క మోహన్ రెడ్డి, మాటూరి ప్రేమ్ కుమార్, మురంయాకయ్య, పిట్టల రాయమల్లు,తూడి సతీష్, జిజ్జురి అనిల్ తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే199వ జయంతి వేడుకలు



చిగురుమామిడి/ఏప్రిల్ 11, అక్షరం న్యూస్

చిగురుమామిడి మండలం సుందరగిరి,ఉల్లంపల్లి గ్రామాల్లో మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి ఉత్సవాలను ఆయా గ్రామాల సర్పంచ్ లు జంగ శిరీష వెంకటరమణారెడ్డి,అలువల శంకర్ లఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కంది తిరుపతిరెడ్డి హాజరై, మహాత్మా జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి వారు చేసిన సేవలను గుర్తు చేశారు.జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి,మహిళా విద్య ప్రోత్సాహానికి చేసిన కృషిని వివరించారు.కుల వివక్ష నిర్మూలనకు వారు చేసిన పోరాటం సమాజానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ ముద్దసాని రమేష్,ఎస్సై పృధ్విధర్ గౌడ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచులు కాటం సంపత్ రెడ్డి,కొంకట మౌనిక,ఉపసర్పంచ్ లు మెడబోయిన రాజు,కానవేని జితేందర్,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్,అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సాంబారి కొమురయ్య,కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్ కుమార్ నేత,ఓయూ జేఏసీ ఛైర్మన్ గంపల శ్రీనివాస్,కానవేణి శివకుమార్,ఎలగందుల లక్ష్మణ్, వంతడుపుల దిలీప్,పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 11:



మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా మండల కేంద్రంతో పాటుఅంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్ర పటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి అరూరి దయాకర్, విహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, జేరిపోతుల సుధాకర్, బానోతు బిక్షపతి, దర్శనాల రవి, మచ్చ అబ్బయ్య, హర్య నాయక్, మోతిలాల్, గాదరి అశోక్, బద్రు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ నగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుల పాదయాత్ర



పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మారబోయిన రవి యాదవ్




శేరిలింగంపల్లి క్రైమ్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 11: కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లౌద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకులు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన “ఆరు గ్యారంటీలు” అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ప్రజలకు వివరించేందుకు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం నేడు హామీలను గాలికి వదిలేసిందని, ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. పేదలు, మహిళలు, యువత, వృద్ధులు అందరికీ ఇచ్చిన హామీలు అమలు కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజా సమస్యలపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టివేత



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 11
(అక్షరం న్యూస్.)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిది లో గుంపుల గ్రామ శివారులో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న పోలీసులు

గంజాయి అక్రమ రవాణా చేసిన పండించిన కఠిన చర్యలు తప్పు ఎస్సై దీకొండ రమేష్ అన్నారుఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎస్సై దికొండ రమేష్ ఆధ్వర్యంలో గుంపుల గ్రామం వద్ద శనివారం వాహనాలను తనిఖీ చేస్తున్న సందర్భంగా ఒక ద్విచక్ర వాహనం పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడగా మమ్మల్ని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా పట్టుకోవడం జరిగిందని ఆ వ్యక్తులను విచారించగా గంజాయి లభించిందని గంజాయి 220 గ్రాములు ఎండు గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని నిందితులు గంజాయిని అమ్మేందుకు తీసుకు వెళుతున్నారని అంగీకరించారని నిందితుల వద్ద నుండి ఒక ద్విచక్ర వాహనము ఒక మొబైల్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు నిందితుల వివరాలు గా జన వేణి రాకేష్ వయసు 31 సంవత్సరాలు జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామం రెండో వ్యక్తి అంబాల అరుణ్ 26 సంవత్సరాలు ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామం గంజాయి అమ్మిన పండించిన చట్టపరమైన చర్యలు తప్పవని గ్రామాలలో ఇలాంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తప్పకుండా పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు ఇలాంటి గంజాయి మత్తు పదార్థాలు అమ్మడం వల్ల యువతను తప్పుడు మార్గంలో నడిచేందుకు అవకాశం ఉన్నందున యువకులు చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

## సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ ఏప్రిల్ 11/ అక్షరం న్యూస్ –:

జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూభారతి దరఖాస్తులు, ఎస్ఐఆర్ మ్యాపింగ్ మరియు ఇతర భూ సమస్యలపై జిల్లా కలెక్టర్ శనివారం తాసిల్దారులు, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సడలించిన నిబంధనల ఆధారంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంబంధిత దరఖాస్తులపై వెంటనే నోటీసులు జారీ చేసి, వేగవంతమైన చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని తాసిల్దారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను తాసిల్దారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా అన్ని భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, డిలీషన్ ప్రక్రియను కచ్చితంగా నిబంధనలకు అనుగుణంగా మాత్రమే చేపట్టాలని సూచించారు. మరణించిన వ్యక్తుల పేర్ల తొలగింపు విషయంలో నోటీసులు జారీ చేసి, సరైన ధ్రువీకరణ అనంతరం మాత్రమే చర్యలు తీసుకోవాలని అన్నారు . ఈ ప్రక్రియలో బిఎల్వోలు క్షేత్రస్థాయిలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న పాల్వంచ, దమ్మపేట, కరకగూడెం తదితర మండలాల్లో ఉన్న అటవీ, రెవెన్యూ మరియు ఇతర భూ సమస్యలకు సంబంధించిన సమగ్ర నివేదికలను వెంటనే సిద్ధం చేసి రేపటిలోగా సమర్పించాలని తాసిల్దారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే

- మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్11/అక్షరం:

బహుజనుల ఆశాజ్యోతి జ్యోతి రావు పూలే అని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు శనివారం మున్సిపల్ కా ర్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించా రుఈ సందర్భంగాఆయనచిత్రపటానికి పూలమాలవేసిఘనంగానివాళులుఅర్పించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ వాసంతి మునిసిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అణగారిన వర్గాలకు అక్షరజ్యోతి పూలే

- జ్యోతిరావు పూలే జీవితం ఎందరికో ఆదర్శం.
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ ఏప్రిల్ 11/ అక్షరం న్యూస్ –:: అణగారిన వర్గాలకు అక్షర జ్యోతిలా మారిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయం వద్ద పూలే 199వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా కామేష్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి జరుగుతుందని పూలే భావించారని, అక్షరాలను ఆయుధంగా చేసుకుని అణగారిన వర్గాల విద్యాభివృదికి కృషి చేశారని, సమసమాజ స్థాపన కోసం పూలే చేసిన పోరాటాలు చూపిన కార్యదీక్షత ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. పూలే సంఘ సంస్కరణలు తీసుకువచ్చే క్రమంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. తనతో పాటు తన సహచరురాలు సావిత్రిభాయి పూలేకు విద్యాబుద్ధులు నేర్పించి ఉపాధ్యాయురాలిని చేశారని, పూలే దంపతులు 54 విద్యాలయాలు నిర్మించారని కొనియాడారు. మహిళల హక్కులు, విద్యా బోధన, సతీ సహగమనికి వ్యతిరేకంగా పోరాడి, స్త్రీలకు పునర్వివాహలు జరిపించారన్నారు. నేటి యువత అయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో లిజిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, కొండా విజయ్ భాస్కర్, శంకర్‌లి తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక విప్లవకారుడు పూలే

- బడుగుల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయం
- అసమానతలకు చదువే ప్రధానమని నమ్మిన పూలే
- సామాజిక సమానత్వం కోసం పూలే ఆదర్శనంగా పోరాడాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /11 ఏప్రిల్/ అక్షరం న్యూస్:

సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించేందుకు చదువు ఒక్కటే ప్రధాన మార్గమని నమ్మిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆ ఆశయ సాధన కోసం కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. పూలే జీవితం నేటి తరానికి గొప్ప మార్గదర్శి అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సామాజిక, ప్రజా సంఘాల నాయకులు వంగ వెంకట్, బొమ్మెర శ్రీనివాస్, చందర్ రావు, లింగేశ్ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్' లో సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించేందుకు ఆయన పడిన తపనను కొనియాడారు. నేటి తరానికి పూలే జీవితం ఒక మార్గదర్శి అని, ఆయన ఆలోచనలను గ్రామగ్రామాన తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అట్టడుగు వర్గాల విముక్తి కోసం పూలే చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ఆచరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ఎస్ వి రమణమూర్తి, నేరెళ్ల రమేష్, నాయకులు పి సత్యనారాయణాచారి, గుగులోత్ నగేష్, నదీమ్, సోమయ్య, ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు

- 450 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం -- నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ ఏప్రిల్ 11/ అక్షరం న్యూస్ –:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పి డి ఎస్) కింద పంపిణీ అయ్యే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై జిల్లా యంత్రాంగం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సమన్వయ దాడుల్లో మొత్తం 450 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శనివారం తెల్లవారుజామున సుమారు 1.45 గంటల సమయంలో సివిల్ సప్లై అధికారులు, పోలీస్ విభాగం కలిసి నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో భాగంగా ఇల్లెందు మండలం రేపల్లెవాడలోని కోట మైసమ్మ గుడి సమీపంలో అక్రమంగా వాహనాలకు ఎక్కిస్తున్న 200 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒక లారీ, ఒక బొలెరో వాహనాలను కూడా అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు అదేవిధంగా టేకులపల్లి మండలంలో మరో ఘటనలో సుమారు 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రానికి తరలించే ప్రయత్నంలో ఉన్న లారీని అడ్డుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి వ ం ళ్లి ం చే ం ద ు క ు యత్నించినట్లు ప్రాథమిక విచారణలో బయటపడినట్లు తెలిపారు. ఈ రెండు ఘటనలపై సవివర విచారణ కొ న సా గ ు తో ం ద ని, సంబంధిత నిందితులపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కంట్రోల్ ఆర్డర్ నిబంధనలు మరియు భారతీయ న్యాయ సంహిత కింద కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు .ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని దారి మళ్లించడం అత్యంత తీవ్రమైన నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతర తనిఖీలు, దాడులు కొనసాగుతాయని తెలిపారు. ఈ దాడుల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై సమాచారం అందించేందుకు ముందుకు రావాలని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.




# సామాజిక సమానత్వానికి మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే

- జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ ఏప్రిల్ 11/ అక్షరం న్యూస్ –:

సామాజిక సమానత్వం, విద్యా వ్యాప్తి కోసం జీవితాంతం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే



దేశానికి మార్గదర్శకుడిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు . శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పడంలో జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మహిళా విద్యకు ప్రాధాన్యతనిస్తూ, ముందుగా తన భార్యకు విద్య అందించి, మహిళల సాధికారతకు పునాది వేసిన మహనీయుడు పూలే అని ఆయన పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, వారికి సామాజిక న్యాయం అందించేందుకు కొత్త దారులు చూపిన గొప్ప సంస్కర్తగా ఆయన నిలిచారని తెలిపారు. జాతి, వర్ణ వివక్షలను వ్యతిరేకిస్తూ సమాన హక్కుల స ` మ ా జ ా న్ని నిర్మించాలన్న లక్ష్యంతో పనిచేసిన పూలే ఆలోచనలు ఈనాటికీ ఎంతో ప్రాసంగికమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి దినేష్ ఎ.డి. మైన్స్, ఉపేందర్ ఇ.డి ఎస్.సి. కార్పోరేషన్, జి. శ్రీనివాస్ జిల్లా ఆడిట్ అధికారి డ సుదీర్ కుమార్ పంచాయితీరాజ్ శాఖ, జిల్లా అధికారులు, బి సి సంఘ నాయకులు కొదుమూరు సత్యనారణ బొర్రా జయమ్మ గుమలాపురం సత్యనారణ జి. కృష్ణ గారు, ఇంద్రాల మురళి, వారాధి సత్యనారాయణ , బండి రాజుగౌడ్, కార్యాలయ సిబ్బంది తదితరులు కార్యాక్రమంలో పాల్గొన్నారు.





## ఇ-మహిళా రిజర్వేషన్ బిల్లు లో ఓ బీసీ లకు చట్టబద్ధత కల్పించాలి..

- బిసి సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ.



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 11 / అక్షరం న్యూస్ -:
మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ లకు చట్ట బద్ధత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పేర్కొన్నారు. సంఘం ముఖ్య నాయకుల సమావేశం శనివారం ఖమ్మం లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ తో పాటు ఓబీసీ లకు వాటా కల్పించాలని అప్పుడే పూలేకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. జనగణన లో కులం కాలం వున్నప్పటికీ ఓబీసీ క్లాసిఫికేశన్ లేకపోవడంవల్ల బీసీల జనాభా లెక్క తేలడం లేదన్నారు. వెంటనే ఓబీసీ గణన చేపట్టి దానికి అనుగుణంగా మహిళా రిజర్వేషన్ లో ఓబీసీ లకు సాబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బిల్లు అమలు కాకపోవడం వల్లఖమ్మం లో రాజకీయ సామాజిక అసమానతలు మరింత పెరిగాయని అన్నారు. కొన్ని సంవత్సరాలు గా పూలే జయంతి వేడుకలు రోడ్ల మీద నిర్వహించుకోవడం విచారకరమని వెంటనేఖమ్మం లో బీసీ భవన్ ను వెంటనే బీసీ భవన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ లో~ులె విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి డిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు బొమ్మా రాజేశ్వరరావు,గౌడ సంఘం అధ్యక్షులు కత్తి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి).



ఖమ్మం జిల్లా/ తల్లాడ / ఏప్రిల్ 11 / అక్షరం న్యూస్ -:
పూలే ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగ్యసాములు కావాలని తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అన్నారు.
శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ కార్యాల ఆవరణలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి)మాట్లాడుతూ.. భేదాలు ఉన్న పరిస్థితుల్లో సామాజిక సంస్కరణలకు పూలే శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. మొదటగా తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి, ఆ తర్వాత ఆమె ద్వారా బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. ఆ రోజుల్లో కుల వివక్ష కారణంగా అనేక వర్గాల ప్రజలను దేవాలయాలు, పాఠశాలల్లోకి అనుమతించని పరిస్థితులను పూలే ధైర్యంగా ఎదిరించి సమాజంలో మార్పు తీసుకువచ్చారని తెలిపారు. అందుకే వారి జయంతిని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ ఏప్రిల్ 11/అక్షరం న్యూస్ - :
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం మందమర్రి పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, గౌరవ అధ్యక్షుడు పోలు శ్రీనివాస్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పూలే ఆశయాలను స్మరించుకుంటూ ఆయన చేసిన ఎవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వోడ్నాల రాజన్న, జమాల్ పురి నర్సోజి, పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్, కోశాధికారి కడలి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాలరావు, పారుపల్లి శివరామకృష్ణ, ఎదులాపురం రాజు, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, కార్యదర్శులు పెండ్యాల గౌతం, పోలు సంపత్, బోలు శ్రీనివాస్, చింతల రమేష్, కుమార్, శ్రీ రామోజు సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ కార్మికులను వెంటనే విడుదల చేయాలి

- అన్యాయంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం
- అక్రమ అరెస్టులను ఖండించిన భద్రాద్రి కొత్తగూడెం సీఐటీయూ జిల్లా కమిటీ.
- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ జె రమేష్, అధ్యక్షులు కే బ్రహ్మచారి డిమాండ్.

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ ఏప్రిల్ 11/ అక్షరం న్యూస్ -:
రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేడు చలో కేటీపీఎస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కదిలిన ఆర్టిజన్ కార్మికులను అక్రమంగా అన్యాయంగా అరెస్టు చేయడం ప్రజాస్వామికమని అరెస్టు చేసిన కార్మికులందరినీ వెంటనే విడుదల చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ అధ్యక్షులు కే బ్రహ్మచారి డిమాండ్ చేశారు. కొత్తగూడెం పాల్వంచ లక్ష్మీదేవి పల్లి చెంచుపల్లి తదితర మండలాలలో అన్యాయంగా అరెస్టు చేసిన కార్మికులను పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం సరైనది కాదని వారన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్, జిల్లా నాయకులు నందిపాటి రమేష్, లింగయ్య , జలాల్ ఆర్టిజన్ కార్మికులను వ రా వ ు ర్శి ం చ డ ం జరిగింది.విద్యుత్తు ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ౹ఎవూజు-జేూజ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలో 20000 మంది ఆర్టిజన్ కార్మికులు పని చేస్తున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే స్పంహించాలని అన్నారీ. గత ప్రభుత్వం పర్మినెంట్ చేయకుండా ఆర్టిజన్ కార్మికులకు గ్రేడ్ 1 గ్రేడ్ 2 రేట్ 3 గ్రేడ్ 4 అని పెట్టి స్టాండింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్మికులకి రూల్స్ వర్తింపజేయడం జరిగింది విద్యుత్ సంస్థ లో పర్మిట్ కార్మికులకు ౹ూూజుదీ రూల్స్ వర్తింపజేస్తూ ఆర్టిజన్లకి సపరేటుగా సర్వీస్ రూల్స్ ఉండడం వలన ఈ కార్మికుల తీరని అన్యాయం జరిగిందని తెలంగాణలో





కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులందరి పర్మినెంట్ చేస్తా అని చెప్పి రెండున్నర సంవత్సరాలుగా వస్తున్న ఇంతవరకు పర్మినెంట్ చేయలేదు ఆర్టిజన్ కార్మికులందరూ వాళ్ళ విద్యార్హతను బట్టి డిప్లమా చేసిన వాళ్లకి సబ్ ఇంజనీరు, డిగ్రీ చేసిన వాళ్ళకి జూనియర్ అసిస్టెంట్ ×ు× చేసిన వాళ్ళకి జూనియర్ లైన్మెన్ గా కన్వర్షన్ చేయాలని , ఆర్టిజన్ కార్మికులు చనిపోతే వారి కుటుంబం లో పర్మిట్ ఉద్యోగం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గుర్తింపు సంఘాల కింద ఉన్న ఆర్టిజన్ కార్మికులందరూ ఐక్యంగా దశల వారీ ఆందోళన భాగంగా ఈరోజు కొత్తగూడెం సర్కిల్ కార్యాలయం ముందు వంటా వార్పు చేయడం జరిగింది విద్యుత్ సంస్థ లో 1600 మంది అన్మాన్ వర్కర్స్ అతి తక్కువ వేతనాలతో పని చేయుచున్నారు వీరందరినీ ఆర్టిజన్ లు గా గుర్తించాలని పీస్ రేట్ కింద పనిచేస్తున్న. బిల్ కలెక్టర్లు, మీటర్ రీడింగ్ కార్మికులు, ౹ూవీ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని పై డిమాండ్లు అన్నీ కూడా యాజమాన్యం పరిష్కరించకపోతే ఏప్రిల్ 8వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరధిక సమ్మె లోకి వెళ్ళే విధంగా ప్రభుత్వమే చేసిందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ సమ్మె ఉగ్రరూపం దాల్చకముందే రాష్ట్రం మొత్తం చీకటిమయం కాకముందే సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి పొంగులేటి.
- మంగళగూడెంలో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం..


ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ / ఏప్రిల్ 11 (అక్షరం న్యూస్ -: : పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

### వరద కష్టాలకు చెక్..

మంగళగూడెం గ్రామంలో రూ. 2 కోట్ల 50 లక్షల వ్యయంతో కొత్తూరు నుండి కాచిరాజుగూడెం వరకు చేపట్టనున్న రోడ్డు మరియు స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పర్యటనలో ఈ ప్రాంతంలో వరదల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా చూశానని, ఆనాడు ఇచ్చిన హామీని నేడు ని ల బె ట్టు కో వ డ ం సంతృప్తిని ఇస్తోందని అన్నారు. కల్వర్టు పనులను నాణ్యతతో, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.



### మండలాభివృద్ధికి రూ.64.92 కోట్లు..



గడిచిన 27 నెలల కాలంలో ఖమ్మం రూరల్ మండలానికి రూ. 64.92 కోట్ల అభివృద్ధి నిధులు వెచ్చించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించామని, మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

### సంక్షేమ పథకాలపై భరోసా..

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి రూ. 500 బోనస్ వంటి పథకాలు నిరుపేదలకు అండగా నిలుస్తున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి దశ మంజూరైందని, త్వరలోనే రెండో దశ ఇళ్లను కూడా అందిస్తామని చెప్పారు. ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల సంక్షేమం నుంచి వెనక్కి తగ్గేదే లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

- బిల్లుపాడు సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి నరసింహారావు.
- గ్రామాన్ని శుభ్రంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలిలిసర్పంచ్.
- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి.
- కిషోర్ సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా.




ఖమ్మం జిల్లా /తల్లాడఏప్రిల్ 12 / అక్షరం న్యూస్ -:
అభివృద్ధి పథంలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా ని బిల్లుపాడు గ్రామ సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి నరసింహారావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన- ప్రజా ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో పరిశుభ్రత కార్యక్రమాలను దోమ ద్వారా వ్యాపించే వ్యాధులు నివారించేందుకు ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వార్డులలో ప్రతి బజారును పరిశీలించి, పిచ్చి మొక్కలను తొలగించి చెత్తాచెదారం లేకుండా రోడ్లను క్లీన్ చేయించారు. గ్రామంలోని వీధిలైట్లు వెలగకపోవడంతో వాటిని పరిశీలించి , లైట్లను అమర్చి నిరంతరం విద్యుత్తును అందిస్తున్నామని ఆమె తెలిపారు. అదేవిధంగావేసవిలో తాగునీటి సరఫరా ప్రజలకు నిరంతరం అందించేందుకు బోర్లు మరమ్మతులు, పైపు లీకేజీలను నివారించి నీటి సరఫరాను ప్రజలకు అందిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి నరసింహారావుమాట్లాడుతూ . డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ వారి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మె అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి బి. సాయికుమార్, పంచాయతీ గుమస్తా లాజర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అంత్యక్రియలకు హాజరైన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 11/అక్షరంన్యూస్:
లింగంపేట్ మండల కేంద్రం లోని శెట్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త నాయికోటి సత్యనారాయణ అంత్యక్రియలకు ఎల్లారెడ్డిమాజీఎమ్మె ల్యే జాజాల సురేందర్ హాజరై పార్థివ దేహానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పిం చారుఈసందర్భంగా శోకసంద్రంలో ఉన్న కు టుంబ సభ్యులను ఓదార్చిమనోధైర్యం కల్పించారు ఆయనతో తనకు ఉన్న 25 ఏం డ్ల అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెన్నంటే ఉండేవాడ నిఅతనిమరణవార్త తన హృదయాన్ని కలి చి వేసిందని మంచి కార్యకర్తను సోదరుడి నీ కొల్పాయానని తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చే శారుమాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మం డల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యక ర్తలు ఉన్నారు

## సిపిఎం ఆఫీసులో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ..



ఖమ్మం జిల్లా /తల్లాడ/ ఏప్రిల్ 11 / అక్షరం న్యూస్ –:
తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీస్ లో సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఊలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఎం డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బీసీ కుటుంబంలో పుట్టి స్త్రీలపై వివక్ష కొనసాగుతున్న నాటి రోజుల్లో తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించి ఆమె ద్వారా స్త్రీలకు చదువుకోవటం నిషేధం ఉన్నప్పటికీ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సమాజం నుండే వివక్షకు గురైన స్త్రీలకు సదువు నేర్పించి వారి స్వేచ్ఛ కోసం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు ఆయన పోరాటం అనేక విజయాలు సాధించిందని నాటి ప్రధాని ఇందిరాగాంధీ నుండి నేటి భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ వరకు అనేకమంది స్త్రీలు ఈరోజు రాజకీయాల్లో శాస్త్ర సాంకేతిక విద్యా రంగాల్లో ముందుండి పనిచేస్తున్నారని దానికి కారణం జ్యోతిరావు పూలే అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పయనాల రామలింగేశ్వరరావు నల్లమౌతు మోహన్ రావు షేక్ మస్తాన్ చల్లా నాగేశ్వరరావు నున్న శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పూలే 199వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్...



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 11 (అక్షరం న్యూస్ –:
చిన్నతనం నుంచి సామాజిక అసమానతలను చూసి చెల్లించిపోయి కుల వ్యవస్థను వ్యతిరేకించి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా వ్యక్తి జ్యోతిరావు పూలే అని, కామేపల్లి మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్, మేకల మల్లిబాబు యాదవ్ అభివర్ణించారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి అగ్రకులాలు ఆదిపత్యం తో అహంకారంతో అణగారిన వర్గాలను చులకనగా చేసి, చదువుకుంటే ఎక్కడ విజ్ఞానాన్ని పెంచుకుంటారేమోనని భయం చేత కనీసం పాఠశాలకు కూడా రానీయని దుస్థితి ఏర్పడిందని, బానిసలుగా వెట్టి చాకిరీలుగా మాత్రమే ఉండాలని, అంటరాని వారిగా పరిగణించేవారని, వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని స్త్రీ విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం, హక్కుల కోసం పోరాడి న యోధుడు పూలే అనే పేర్కొన్నారు. స్త్రీలకు విద్య ఉంటే ఆ కుటుంబంలో వెలుగు వస్తుందని భావించి తన సతీమణి సావిత్రిబాయి పూలే తో ఒక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అణగారిన వర్గాల కోసం సత్యశోధక సమాజ్ అనే సంస్థను స్థాపించి, గులాం గిరి రైతు గోడు అనే రచనల ద్వారా కులతత్వ నిర్మూలన వ్యవస్థకు కృషి చేశారన్నారు. ఈ రోజులలో వ్యవస్థ కొంత మారినప్పటికీ ఇంకా కుల వివక్ష తగ్గలేదని, పూలే స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఏకం కావలసిన అవసరం ఉందని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ ధరావత్ లాలు నాయక్, ముదిరాజ్ సంఘం మండల నాయకులు శీలం పుల్లయ్య, మైనార్టీ నాయకులు షేక్ అక్బర్,మేకల లక్ష్మీనారాయణ, బాదావత్ నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..




- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి..
- తిరుమలాయపాలెంలో రూ. 1.35 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన..



ఖమ్మం జిల్లా/ తిరుమలాయపాలెం / ఏప్రిల్ 11 / అక్షరం న్యూస్ –:
: ప్రతి పేద కుటుంబం సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శనివారం ఆయన తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ , కల్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని ప్రతి పేద వ్యక్తికి భరోసా, భద్రత కల్పిస్తోందని అన్నారు. గత పదేళ్లుగా అటకెక్కిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పునరుద్ధరించి, మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామని గుర్తుచేశారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు, సన్న వడ్లకు రూ. 500 బోనస్ అందిస్తూ అన్నదాతకు అండగా నిలుస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులు 12 మందికి, 137 మంది లబ్ధిదారులకు రూ. 41.73 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించినట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని 331 మంది అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. హైదర్ సాయి పేట గ్రామంలో రూ. 1.35 కోట్ల వ్యయంతో బి.టి. రోడ్డు పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రాంతంలో సుమారు రూ. 36.50 కోట్లతో పది అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. అదేవిధంగా మేకలతండా గ్రామంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్ట, ముత్యాలమ్మ, అభయ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాల్లో పాల్గొన్నారు. అలాగే పలు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, ప్రత్యేక అధికారి రమేష్, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డీపీఓ రాంబాబు, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్ , ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# అభివృద్ధే మా అజెండా.. రాజకీయాలకు తావులేదు..

- మున్సిపాలిటీకి రూ.58.95 కోట్లు కేటాయించాం..
- పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం..
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..





ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 11/ అక్షరం న్యూస్ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

### రూ.4.50 కోట్లతో రహదారి నిర్మాణం..

వరంగల్ క్రాస్ రోడ్డు ఆటోనగర్ నుంచి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు రూ.4.50 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని 32 వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.58.95 కోట్లు కేటాయించిందన్నారు. ఆటోనగర్ మీదుగా సాగే ఈ రహదారి పూర్తయితే రవాణా కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు.



### ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యం..

గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదల ఇళ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని మంత్రి విమర్శించారు. "ప్రజా పాలన మొదటి ఏడాదిలోనే ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. త్వరలోనే రెండో విడత ప్రక్రియ ప్రారంభిస్తాం" అని ప్రకటించారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, మహిళా సంఘాలకు ఏటా రూ.24 వేల కోట్ల మేర వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వివరించారు.

### లబ్ధిదారులకు బాసట..

ఖమ్మం రూరల్ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని 64 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను, 227 మందికి రూ.70.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ వంటి హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.




## చలివేంద్రాన్ని ప్రారంభించిన తల్లాడ ఎస్సై ఎన్ వెంకటకృష్ణ

- చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన.
- మంగాపురం సర్పంచ్ దుగ్గిదేవర నాగ నరసింహారావు.
- ఉపసర్పంచ్ గుజ్జులపూడి చింటూ.



ఖమ్మం జిల్లా /తల్లాడ/ ఏప్రిల్ 11 / అక్షరం న్యూస్ –:
తల్లాడ మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో రామాలయం సెంటర్లో ప్రజల దాహాన్ని తీర్చేందుకు మంగాపురం సర్పంచ్ దుగ్గిదేవర నాగ నరసింహారావు ఉపసర్పంచ్ గుజ్జులపూడి చింటూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకుచలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన తల్లాడ ఎస్సై ఎన్ వెంకటకృష్ణ, సర్పంచ్ నరసింహారావు చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూ సర్పంచ్ ని అభినందిస్తూ గ్రామంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నారు. ఇలానే సేవా కార్యక్రమాలు చేస్తూ ఉండాలని కోరారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని ప్రస్తుతం ఎండలు అత్యధికంగా ఉండటంతో ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని చెప్పారు.ప్రజలు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయడానికి దాతలు కూడా ముందుకు రావాలి గ్రామంలో యువత కూడా జాగ్రత్తలు తీసుకుంటూ సేవా కార్యక్రమంలో ముందు ఉండాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి జొన్నలగడ్డ పరుశురాం, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏప్రిల్ చివరి నాటికి సీనియర్ హాస్టల్ భవనాలు బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- వైరా నియోజక వర్గ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



ఖమ్మం జిల్లా / వైరా/ ఏప్రిల్ 11 /అక్షరం న్యూస్ –:
ఏప్రిల్ చివరి నాటికి సీనియర్ హాస్టల్ భవనాలు బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలనిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.
శనివారం వైరాలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైరా సాంఘీక సంక్షేమ గురుకులంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. పనులు మంచి వేగంతో కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రణాళిక ప్రకారం 4 జూనియర్, 9 సీనియర్ హాస్టల్ బ్లాకులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జూనియర్ హాస్టల్ బ్లాకుల రాఫ్ట్ ఫౌండేషన్ పనులు జరుగుతున్నాయని, సీనియర్ హాస్టల్ బ్లాకు ఫౌండేషన్ పనులు ప్రారంభించి, పాత భవనాలను తొలగించి, ఏప్రిల్ నెలాఖరు నాటికి బేస్మెంట్ స్థాయికి తీసుకొనిరావాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లనిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నా యని తెలిపారు. ఈ పాఠశాలల్లో జూనియర్, సీనియర్ హాస్టల్ బ్లాకులు, అకాడమిక్ బ్లాకులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి నివాస గృహాలు కూడా నిర్మించ బడుతున్నాయని అన్నారు. ఈ స్కూళ్లకు సంబంధించిన భూ సంబంధిత సమస్యలన్నీ పరిష్కరించామని, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.కలెక్టర్ వెంట ఈడబ్ల్యుఐడిసి ఈఈ బుగ్గయ్య, వైరా మునిసిపల్ కమీషనర్ గురులింగం, తహసిల్దార్ సురేష్, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రానికి త్రాగునీరు ఏర్పాటు ...

- వార్డులో అన్ని సదుపాయాలు కల్పిస్తాం..
- వార్డు ప్రజలు సహకరించండి..
- 20వ కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు.

ఖమ్మం జిల్లా/ వైరా/ఏప్రిల్ 11 / అక్షరం న్యూస్ –:
వైరాలోని మున్సిపల్ పరిధి లోని 20 వ వార్డులో కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మీ శ్యామ్ బాబు ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా ఈత్రాగునీరు లేక ఇబ్బంది పడుతున 20వార్డ్ లో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి మిషన్ భగీరథ ద్వారా వాటర్ పైపు లైన్ ను ఏర్పాటు చేయటం జరిగింది ఈ





కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణ హాజరై వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి మంచి నీరు ఇవ్వటం శుభ పరిమాణం అని తెలియ చేశారు ఈ వార్డు అభివృద్ధికి అన్ని వేళల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఇదే వార్డులో అన్ని మూలిక సదుపాయాలు అందిస్తామని మున్సిపల్ చట్టం ప్రకారం ప్రజలు కూడా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని తద్వారా వార్డు అభివృద్ధి చేసుకోవడంలో ఈ వార్డు ముందు ఉండాలని ఆకాంక్షించారు. రెండు నెలల కాలంగా వార్డు కౌన్సిలర్ అనేక పెండింగ్లో ఉన్న రహదారులను రోడ్లను కరెంటు లైన్లను పునరుద్దించడం మీ ప్రజలకు శుభపరిణామని ఏ సమస్య వచ్చినా సకాలంలో స్పందించే వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబులను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు ప్రతి వార్డులో తడి చెత్త పొడి చెత్త కాలవలో వేయకుండా మున్సిపాలిటీ కి చెందిన ట్రాక్టర్లు వేయాలని తెలిపారు. అనునిత్యం ప్రజలతో మమేకమవుతూ వార్డు సమస్యలు పరిష్కారమే దిశగా పనిచేస్తున్న వార్డు కౌన్సిలర్లను ఎల్లవేళలా గుర్తుంచుకొని వారితో పాటుగా మున్సిపల్ కార్మికులను కూడా గుర్తించి అవార్డులు కూడా అందించటానికి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ఆలోచన ఉన్నారని అని తెలిపారు అదేవిధంగా 20 వార్డుల్లో సేవలందించిన వారికి కూడా గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ కాంగ్రెస్ నాయకులు భిక్యా, నాగేశ్వర రావు, రహీం (పండు,) దుర్గా,ఖాజా, మున్సిపాలిటీ సిబ్బంది వెంకటి, కన్నయ్య పాల్గొన్నారు.



# ఘనంగా.మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ దండేవిటల్.
- మాలి రాష్ట్ర సంఘం అధ్యక్షుడ గుర్రై శ్యాం రావు.

కొమరం భీమ్ ఆసిఫాబాద్ / ఏప్రిల్ 11 / అక్షరం న్యూస్ –:
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాఘజనగర్ మండలం, సి ఆర్ నగర్ లో అణగారిన వర్గాల హక్కులను వెలికి తీసి, సమానత్వ సమాజానికి పునాదులు వేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జండా ఆవిష్కరించారు అనంతరం ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాలి సంఘం రాష్ట్ర నాయకులుఅధ్యక్షులు ఎల్. శ్యాం రావు మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక సంస్కరణల ఉద్యమానికి మార్గదర్శకుడైన జ్యోతిరావు పూలే కులవ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తిన మహాను వావుడు అని అన్నారుమహాత్మ జ్యోతిరావు పూలే శూద్రులు దళితులు మరియు మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడారు అని ఈ సందర్భంగా తెలిపారఆయన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి భారతదేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించడం ద్వారా మహిళా విద్యకు నూతన దారులు తీశారు అని అన్నారు అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు సమానత్వం, న్యాయం అనే విలువలను బలంగా ప్రచారం చేసింది అనిఆయన రచనలు ఆలోచనలు ఇప్పటికీ మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు ఈ మహనీయుని జయంతి సందర్భంగా, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, న్యాయం, మానవత్వం విలువలను పాటిద్దాం అని కోరారు.మాలి కులస్తులకు ఎస్ టి హోదా సాధించేవరకు పోరాటం సాగుతూనే ఉంటుంది మాలీలకు ఎస్ టి హోదా సాధించే వరకు విశ్రామించేది లేదు అని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఎస్ టి హోదా సాధించుడమే నా జీవిత లక్ష్యం..కేంద్రం లో పెండింగ్ లో ఉన్న మన ఎస్ టి హోదా బిల్లును ఏమోదించుటకు త్వరో ఢిల్లీ లోని జనతార్, మంతర్ వద్దా ధర్నా చేయుటకు కార్యాచరణ చేయడం జరుగుతుంది. దీనికి అందరూ సంహరించాలని కోరుచున్నాను ఎమ్మెల్సీ దండే విట్టల్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే సమానత్వం కోసం, స్త్రీ విద్యకోసం అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాని త్యాగం చేసిన గొప్ప పోరాట యోధుడు. అని కొనియాడారు.ఆయన ఆశయాసాధన కొరకు మనమందరం పాటుపడ్డలని పిలుపు నీచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభవన్ కు జ్యోతిరావు పూలే పేరు పెట్టీ ఆయన ఋణం తీర్చుకిన్నాడని గుర్తు చేశాడు.ముఖ్యంగా అన్ని రంగాల్లో వెనుకాపడ్డ మాలి కులస్తులకు ఎస్ టి హోదా కొరకు కాంగ్రెస్ ఎంపీ లతో పాటు బీజేపీ ఎంపీ



లను కలసి కేంద్రం లో పెండింగ్ లో ఉన్నా ఎస్ టి బిల్లును ఏమోదింప చేయుటకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మరియు సి ఆర్ నగర్ చౌరస్తా జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద ఉన్నా సంఘ స్థలం లో రు. 50,00000/లక్షలతో కమ్యూనిటీ భవనం నిర్మించుటకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేస్తానని అందరి ముందు హామీ ఇచ్చారు.సంఘానాయకులందరు ఎమ్మెల్సీ.కీ కృతజ్ఞతలు తెలియజేశారు. వెంటనే తహసీల్దారు ను కలిసి జుమ్మి పత్రం తీసుకోవాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో మాలి సంఘ నాయకులు మోర్లే. విజయ్ కుమార్, కొట్రంగే, నాందేవ్. కొట్రంగే. పోశెట్టి, టాకరే. తిరుపతి. కొట్రంగే. కిషన్, వాసకే హన్మంతు. నాను. సెండే. వెంకటేష్. నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వానికి పూలే ఆశయాలే దిక్సూచి

- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష.
- ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 11/ అక్షరం న్యూస్ –:
మహిళా విద్య,సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీశాలి మహాత్మా జ్యోతిరావు పూలే అని పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష కొనియాడారు.శనివారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని పూలే విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ భారతదేశంలో బహుజన వర్గాల అభ్యున్నతికి,ముఖ్యంగా మహిళల విద్యా వికాసానికి జ్యోతిరావు పూలే చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. ఆయన చూపిన చొరవతోనే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. తన భర్త ఆశయాల కోసం సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలను భరించి, దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచి విద్యా ప్రభంజనాన్ని సృష్టించారని గుర్తు చేశారు.?నేటి సమాజంలో పెట్టుబడిదారీ విధానం, పితృస్వామ్య ధోరణులు,కుల మరియు జాతి వివక్షలు ఉన్నంతవరకు నిజమైన ప్రజాస్వామ్యం సిద్ధించదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.కులమతాలకు, పార్టీలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉండి, సోషలిజం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. విభజన రాజకీయాలకు తావివ్వకుండా, పూలే దంపతుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని దాసరి ఉష కోరారు.? ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్, జిల్లా కన్వీనర్లు, బీసీ జేఏసీ నాయకులు స్థానిక నియోజకవర్గ వాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వపాఠశాలవిద్యార్థులకు పాదరక్షలు వాటర్ బాటిల్ల పంపిణీ

- సాక్షి కథనానికి స్పందన...



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 11/అక్షరం న్యూస్:సాక్షి కథనానికి స్పందించి దాతలు ఇచ్చిన ఆర్థిక సాయంతో ఎల్లారెడ్డి మండలంలోని10 ప్రాథమిక పాఠశాలల్లో చదువుకునే బడిపిల్లలకు పాదరక్షలువాటర్ బాటిల్ లనుశనివారంపంపిణీచేశారు ఈకార్యక్రమానికి ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ ప ద్మ శ్రీకాంత్ఎల్లారెడ్డిఆర్డిఓప్రభాకర్ కామారెడ్డి సాక్షి రిపోర్టర్ వేణుగోపాలచారి మునిసి పల్ కౌన్సిలర్లు దాతలు బ్లూబెల్స్ స్కూల్ పిట్లం వ్యవస్థాపకుడు సంజీవరెడ్డి హైదరా బాద్ లోని పెద్దఅంబర్ పేట్ సబ్ రిజిస్ట్రార్ రవీంద్రనాయక్ వర్ని ఎంపీడీవో వెంకటేష్ ఎల్లారెడ్డి సాక్షి ఆర్ సి విటల్ ఎల్లారెడ్డి సాక్షి రిపోర్టర్లు రాజ్ కుమార్ శివకుమార్ వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులువిశ్వనాథం శ్రీధర్ జోషి ఆ నంద్ నాగరాజు దాసీరామ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



## బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 11/అక్షరం న్యూస్ – :

మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో గల జయశంకర్ సార్ చౌరస్తాలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత బిసి కుల సంఘాల ఐక్యవేదికపట్టణ నాయకులు బుర్ర ఆంజనేయ గౌడ్ వహించగా ముఖ్య అతిథిగా బిసి కుల సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని కుల నిర్మూలనలో ప్రధాన పాత్ర వహించారన్నారు. పేద ప్రజలు ముఖ్యంగా స్త్రీలు చదువుకోవాలని వారికి ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసి తను తన అర్ధాంగి అయిన సావిత్రిబాయి పూలే కి చదువు నేర్పించి మహిళలకు ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కులమత బేధాలు లేకుండా ప్రజలందరూ సమానంగా కలిసిమెలిసి జీవించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ ప్రజలు ఐక్యంగా ఏర్పడి రాజ్యాధికారం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు మంకు రమేష్, గాజుల ప్రతాప్, బైరాజ్ శ్రీనివాస్, మండే భాస్కర్, బూడిద గడ్డం శంకర్, దళిత సంఘాల నాయకులు ముల్కల రాజేందర్ ప్రసాద్, ఆదివాసి నాయకులు బైర్నేని లక్ష్మణ్, బై రాజు శ్రీనివాస్, రంజిత్ గౌడ్, మేడారం శ్రీనివాస్, సాదుల విద్యాసాగర్, వెల్ది ప్రభాకర్, కంది శివప్రసాద్, రంగనాథ్, శిదురాల సతీష్, సలేంద్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెదవాఖానలో రోగులకు సాధారణ పరీక్షలు

- **మత్తమాల్ పిహెచ్ సి వైద్యాధికారి: డాక్టర్ శరత్ కుమార్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 11/అక్షరంన్యూస్: ప్రజా పాలన ప్రగతి ప్రణాళి కలోభాగంగాశనివారం ఎల్లారెడ్డి పట్టణ కేం ద్రంలోని పల్లెదవాఖానాలోమత్మల్ పి హెచ్ సి వైద్యాధికారి డా. శరత్ కుమార్ ఆధ్వ ర్యంలో ఎల్లారెడ్డి పట్టణ ప్రజలకు నాన్ క మ్యూనికబుల్ డిసీజ్ బిపి షుగర్ పరీక్షలు నిర్వహించారు అనంతరం డాక్టర్ శరత్ కు మార్ మాట్లాడుతూ బీపీ షుగర్ క్యాన్సర్ వంటి రోగాలురాకుండా తగుజాగ్రత్తలు తీ సుకోవాలనిసూచనలుసలహాలను అందజే శారుఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వై ద్యసిబ్బంది ఏఎన్ఎంలుఆశవర్కర్లు తదిత రులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 11 / అక్షరం న్యూస్ –:

సామాజిక అసమానతలను తొలగించడమే మహాత్మా జ్యోతి బా పూలే ఆశయమని, పూలే ఆశయాలు, ఆలోచనలను ప్రతీ ఒక్కరూ ఆచరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల్లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యావంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. అంతకంటే ముందు పెద్దపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినిలు కూచిపూడి నృత్యం ప్రదర్శన చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జె.రంగా రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, బీసీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యసన బాధితులకు సమగ్ర చికిత్స, పునరావాస సేవలు అందుబాటులో..

- **జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ ఏప్రిల్ 11/ అక్షరం న్యూస్ –:

కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడిక్షన్ కౌన్సిలింగ్ సెంటర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. వ్యసన బాధితులకు సమగ్ర చికిత్స, పునరావాస సేవలు అందించేందుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం అదే ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా మత్తు వ్యసనానికి గురైన వారికి ప్రత్యేక వైద్య చికిత్సలు, నిపుణుల పర్యవేక్షణలో పునరావాస సేవలు, నిరంతర కౌన్సిలింగ్ అందించబడతాయని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మద్యానికి బానిసై చికిత్స కోసం వచ్చిన రోగితో మాట్లాడి, రోజువారీ ఆదాయం, మద్యంపై ఖర్చు వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ వ్యక్తి తాను మద్యం మానేందుకు పలు మార్లు ప్రయత్నించినప్పటికీ, వణుకుడు, ఫిట్స్ వంటి సమస్యలు రావడంతో చికిత్స కోసం ఈ కేంద్రానికి వచ్చానని తెలిపాడు. ఈ తరహా కేసులకు అందిస్తున్న వైద్య సేవలు, కౌన్సిలింగ్ విధానాలు, చికిత్స ప్రక్రియ గురించి కలెక్టర్ అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులు పూర్తిగా కోలుకునేలా సమగ్ర చికిత్సతో పాటు నిరంతర కౌన్సిలింగ్ అందించాలని వైద్యులకు సూచించారు. ఇదే సందర్భంగా "డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంగ్తెనింగ్ డే" కార్యక్రమం కింద నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి కలెక్టర్ ప్రశంస పత్రాలు, శిల్డులను అందజేశారు. యువతలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. మత్తు వ్యసన నిర్మూలనలో ప్రభుత్వ శాఖలు, వైద్య విభాగం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులు బాధితులను ప్రోత్సహించి, ఈ కేంద్రం సేవలను వినియోగించుకునేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, ఆసుపత్రి సూపర్డెంట్ రమేష్, డాక్టర్ రాధిక, డాక్టర్ రాదా మోహన్, ఇతర వైద్యులు సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే..

- **మహనీయుడి సేవలు చిరస్మరణీయం..**
- **సమానత్వ సమాజమే ఆయనకు నిజమైన నివాళి...**
- **జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు..**

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 11/ (అక్షరం న్యూస్ –: : అజ్ఞానపు చీకట్లను చీల్చుతూ, అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర కాంతిని నింపిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. శనివారం నగరంలోని శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

**అక్షరం ఆయుధంగా పోరాటం..**

నాటి సమాజంలో వేళ్లానుకున్న కుల వివక్షను, అంటరానితనాన్ని ధైర్యంగా ఎదిరించిన ధీశాలి పూలే అని ప్రశంసించారు. "విద్య అనేది కొందరి సొత్తు కాదు.. అది ప్రతి ఒక్కరి హక్కు" అని చాటిచెప్పడమే కాకుండా, తన భార్య సావిత్రిబాయి పూలేను తొలి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది స్త్రీ విద్యకు పునాదులు వేశారని గుర్తుచేశారు. సమాజంలో సమూల మార్పుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.





**సంక్షేమ పథకాల్లో బీసీలకు అగ్రతాంబూలం..**

రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే కృతనిశ్చయంతో శాస్త్రీయంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. సామాజిక న్యాయం కేవలం నినాదంగా కాకుండా, ప్రతి గడపకూ అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి, ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్యకు కృషి చేసిన చిరస్మరణీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే.

- **మందమర్రి ఏరియా జి.ఎం ఎన్. రాధాకృష్ణ.**

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 11/ అక్షరం న్యూస్ – :

మహిళా విద్యకు కృషి చేసిన చిరస్మరణీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని మందమర్రి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ అన్నారు. మందమర్రి ఏరియాలో సీఈఆర్ క్లబ్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ హాజరై, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) సి. హెచ్ అశోక్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి జీ.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. హోలీ దంపతులు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని ఆయన కొనియాడారు. ఈ?కార్యక్రమంలో జి.ఎల్. ప్రసాద్: ఎస్.ఓ. టు జీఎం (కార్యక్రమ కన్వీనర్, మహమ్మద్ అక్బర్ అలీ, ఏఐటీయూసీ, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ, ఎస్. రమేష్: సీఎంఓఏఐ, ప్రెసిడెంట్, బాలాజీ భగవతి ఝా: ఏరియా ఇంజనీర్, ఎస్. శ్రీధర్ ఎస్.ఈ. (సివిల్) మహమ్మద్ ముస్తఫా అడిషనల్ మేనేజర్, బీసీ ఎంప్లాయీస్ లైజన్ ఆఫీసర్, సత్యనారాయణ (సీనియర్ పర్సనల్ ఆఫీసర్) పి. రాజు అడిషనల్ మేనేజర్, బీసీ ఎంప్లాయీస్ వైస్ ప్రెసిడెంట్, పి. శ్రీధర్ గౌడ్ అడిషనల్ మేనేజర్, బీ.సీ ఎంప్లాయీస్ ఏరియా సెక్రటరీ, కార్యక్రమ కన్వీనర్ జి.ఎల్. ప్రసాద్ లు పాల్గొన్నారు.






## ప్యారడైజ్ నుంచి కాయదు లోహర్ లుక్ విడుదల




నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాయదు లోహర్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పోస్టర్‌లో కాయదు రెట్రో లుక్‌లో అలరిస్తుంది. ఇక 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ÷ూఒ÷ఎ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ స్లమ్ ఏరియా నేపథ్యంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'రా స్టేట్‌మెంట్' గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచింది.

## స్వయంభు టీజర్‌కు భారీ స్పందన



టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' ఏప్రిల్ 16న విడుదల కాబోతున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ వేసవిలో 'స్వయంభూ' వెండితెరపై భారీ స్థాయిలో సందడి చేయనుంది.

## తమ్ముడు టైటిల్ కోసం నాగార్జున పెద్దమనసు

సినీ పరిశ్రమలో సినిమా టైటిల్స్ మారడం, ఒకరి దగ్గరున్న టైటిల్ మరొకరు తీసుకోవడం చాలా సాధారణ విషయం. ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ అయిన టైటిల్‌ను అవసరమైతే రిక్వెస్ట్ ద్వారా లేదా పరస్పర అంగీకారంతో మార్పిడి చేసుకోవడం తరచూ జరుగుతూనే ఉంటుంది. అలాంటి అరుదైన, ఆసక్తికర సంఘటనల్లో ఒకటి పవన్ కళ్యాణ్ మరియు నాగార్జున మధ్య జరిగిన 'తమ్ముడు' టైటిల్ వ్యవహారం. 'తొలిప్రేమ' భారీ విజయంతో పవన్ కళ్యాణ్ కెరీర్ ఒక్కసారిగా టాప్ గేర్‌లోకి వెళ్లింది. ఆ వెంటనే దర్శకుడు అరుణ్ ప్రసాద్ తో కలిసి ఆయన చేసిన సినిమా 'తమ్ముడు'. ఈ చిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి, పవన్‌ను యూత్ ఐకాన్‌గా మరింత బలపరిచింది. ముఖ్యంగా పాటలు, స్టైల్, యాక్షన్, కామెడీ అన్నీ కలిసి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, 'తమ్ముడు' అనే టైటిల్ మొదట నాగార్జున వద్దే ఉంది. ఆయన, హరికృష్ణ కలిసి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ఒక సినిమా చేయాలని ప్లాన్ చేశారు. ఆ కథకు 'తమ్ముడు' అనే టైటిల్‌ను నిర్ణయించి ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ కూడా చేయించారు. ఈ సమయంలో పవన్ కళ్యాణ్ సినిమా కోసం నిర్మాత శివ రామకృష్ణ ఆ టైటిల్‌ను నాగార్జునను అభ్యర్థించగా, ఆయన సానుకూలంగా స్పందించి 'తమ్ముడు' టైటిల్‌ను ఇచ్చేశారు. తరువాత నాగార్జున తన సినిమాకు 'సీతారామరాజు' అనే టైటిల్ పెట్టుకున్నారు. ఆ చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించింది. ఇదే సమయంలో పవన్ నటించిన 'తమ్ముడు' కూడా భారీ హిట్ అయింది.

## ఉజ్జయిని మహాకాళేశ్వరుడిని దర్శించుకున్న సారా అర్జున్



బాలీవుడ్ నటి, 'ధురంధర్' ఫేమ్ సారా అర్జున్ శనివారం మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని శ్రీ మహాకాళేశ్వరుడిని దర్శించుకున్నారు. ఉదయం ఉజ్జయిని మహాకాళేశ్వరుడి ఆలయానికి చేరుకున్న ఆమెకి ఆలయ సిబ్బంది ఘనస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఇక సారా మహాకాళేశ్వరుడిని దర్శించుకోవడంతో పాటు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన భస్మ హారతి సేవలో పాల్గొంది. ఈ పవిత్ర ఆధ్యాత్మిక యాత్ర ముగించుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తనకు మాటలు రావడం లేదని, స్వామివారి పిలుపు రావడం వల్లే తాను ఇక్కడికి రాగలిగానని తెలిపారు. ప్రపంచంలో దీనిని మించిన గొప్ప అనుభూతి మరొకటి లేదని, ఈ పర్యటన తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మహాకాళేశ్వర ఆలయంలో జరిగే క్రతువుల్లో భస్మ హారతికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ప్రతిరోజూ తెల్లవారుజామున 3:30 నుండి 5:30 గంటల మధ్య బ్రహ్మ ముహూర్తంలో ఈ పూజను నిర్వహిస్తారు. ఆలయ తలుపులు తీసిన వెంటనే స్వామివారికి పాలు, పెరుగు, నెయ్యి, చక్కెర, తేనెతో కూడిన పంచామృత అభిషేకం చేస్తారు. అనంతరం గంధం, ఇతర సుగంధ ద్రవ్యాలతో అలంకరించి, మంత్రోచ్చారణలు, శంఖ నాదాలు, డప్పు వాయిద్యాల మధ్య భస్మ హారతిని కన్నుల పండువగా జరుపుతారు. ఇక హిందూ ధర్మంలోని 12 జ్యోతిర్లింగాలలో ఉజ్జయిని మహాకాళేశ్వరుడు ఒకరిగా పూజలందుకుంటున్నారు. ఈ భస్మ హారతిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. అందుకే దేశవిదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో ఇక్కడికి తరలివస్తుంటారు.

## నెట్‌ఫ్లిక్స్‌లోకి ఉస్తాద్ భగత్ సింగ్




పవన్ కల్యాణ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీని ఫిక్స్ చేసుకుంది. ఏప్రిల్ 16 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. గతంలో దీనికి సంబంధించి ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ తాజాగా నెట్‌ఫ్లిక్స్ దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. దేవిశ్రీ ప్రసాద్, తమన్ సంగీతం అందించిన ఈ సినిమాలో పవన్‌కు జోడీగా రాశీఖన్నా, శ్రీలీల నటించారు. నల్లమలకు సమీపంలో ఓ గూడెం అది. అక్కడికి పాఠాలు బోధించేందుకు చంద్రశేఖర్ రావు (కె.ఎస్.రవికుమార్) అనే మాస్టారు వస్తారు. అక్కడి జనం కోసం తన జీతాన్ని, జీవితాన్ని అంకితం చేస్తాడు. కూలి పనులకు వెళ్లే పిల్లలు మళ్లీ చదువుల కోసం బడి బాట పట్టేలా చేస్తారు. ఆ ఊళ్లోనే పుట్టి పెరిగి అనాథగా ఉన్న చిన్నయ్యని చేరదీసి అతనికి సంరక్షకుడిగా మారి చదువు చెప్పిస్తాడు. ఆ కుర్రాడి భావాలు, అతనిలోని ఆవేశం గ్రహించి భగత్‌సింగ్ అని పేరు పెడతాడు. తన తండ్రిని ఉస్తాద్ అని పిలిచేవారని తన పూర్తి పేరును ఉస్తాద్ భగత్‌సింగ్ అని చెప్పుకొంటాడు ఆ కుర్రాడు. ఆ తర్వాత సేవాగుణం ఉన్న మాస్టారు రాజకీయాల్లోకి అడుగుపెట్టి ముఖ్యమంత్రి అవుతారు. చిన్నప్పటి ఉస్తాద్ భగత్‌సింగ్ పెద్దయ్యాక ఏసీపీ (పవన్‌కల్యాణ్) అవుతాడు. ముఖ్యమంత్రి అయిన తన గురువుకు ఎప్పుడూ రక్షణగా ఉంటుంటాడు. అయితే అసాంఘిక శక్తులతో సంబంధాలున్న చెదలమర్రి నల్లనాగప్ప (పార్తిబన్) ముఖ్యమంత్రి పీఠంపై కన్నేస్తాడు. చంద్రశేఖర్‌రావుని అంతం చేయాలని పథకం రచిస్తాడు. మరి నల్లనాగప్పని ఏసీపీ ఉస్తాద్ భగత్‌సింగ్ ఎలా ఎదుర్కొన్నాడు? ఉస్తాద్ జీవితంలోకి వచ్చిన లీల (శ్రీలీల), శ్లోక (రాశీఖన్నా) ఎవరు అన్నది చిత్ర కథ.

## చెపాక్‌లో శాంసన్ స్పెషల్ ఇన్నింగ్స్..

### ఐపీఎల్‌లో నాలుగో శతకం..!

వరల్డ్ కప్ హీరోగా పసుపు జెర్సీతో తొలి సీజన్ ఆడుతున్న సంజూ శాంసన్ తనపై వస్తున్న విమర్శలకు బ్యాట్‌తోనే బదులిచ్చాడు. పంతొమ్మిదో సీజన్ మూడు మ్యాచుల్లో నిరాశపరిచిన ఈ చిచ్చరపిగడుగు శతకంతో గర్జించాడు. చెన్నై సూపర్ కింగ్స్(జూఖ) కంచుకోటైన చిదంబరం స్టేడియంలో స్పెషల్ ఇన్నింగ్స్ ఆడిన సంజూ సెంచరీతో అభిమానులను అలరించాడు. పవర్ ప్లేలో దంచేసి.. అర్ధ శతకంతో ఫామ్ చాటుకున్న ఈ డాషింగ్ బ్యాటర్ కసిదీరా ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లను బాదేసి.. ఐపీఎల్‌లో నాలుగోసారి మూడంకెల స్కోర్‌తో మురిసిపోయాడు.

ఐపీఎల్‌లో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ జెర్సీ ధరించిన సంజూ శాంసన్ ఎట్టకేలకు తన ఎంపికపై న్యాయం చేశాడు. ట్రేడ్ డీల్‌లో తనను రూ.18 కోట్లకు కొనుకున్న చెన్నై యాజమాన్యం నమ్మకాన్ని నిలబెడుతూ శతక వందనం చేశాడు. మొదటి మూడు మ్యాచుల్లో 9, 7, 9 రన్స్‌తో నిరాశపరిచి.. విమర్శలపాలైన సంజూ ఈసారి తడబడలేదు.

భారీ స్కోర్ కొట్టాలనే ఒత్తిడిని బయటకు కనిపించనీయక.. ప్రపంచకప్‌లో మాదిరి తాపీగా బౌండరీలతో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచి ఏ పొరపాటుకు తావివ్వని సంజూ 52 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఐపీఎల్‌లో అతడికిది నాలుగో వంద కావడం విశేషం.




### 2017లో తొలి సెంచరీ

టీ20 ఫార్మాట్‌కు పక్కాగా సరిపోయే సంజూ శాంసన్ శతకాల్లోనూ మొనగాడే. గతంలో మూడుసార్లు మూడంకెల స్కోర్ సాధించిన సంజూ తాజా శతకంతో నాలుగోసారి ఈ ఫీట్ నమోదు చేశాడు. ఐపీఎల్‌లో తొలి సెంచరీని రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్ జట్టుపై కొట్టాడు. 2017లో ఆర్పీఎస్ బౌలర్లపై విరుచుకుపడిన సంజూ 63 బంతుల్లోనే వంద బాదేశాడు. అనంతరం 2019లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 55బంతుల్లో.. 2021లో పంజాబ్ కింగ్స్‌పై 63 బంతుల్లో శాంసన్ శతకం కొట్టేశాడు. ఈసారి ఢిల్లీ క్యాపిటల్స్‌పై 52 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడీ చిచ్చరపిడుగు. తద్వారా మురళీ విజయ్ తర్వాత ఢిల్లీపై శతకం బాదిన రెండో చెన్నై ఆటగాడిగా సంజూ రికార్డు నెలకొల్పాడు. పీఎల్ శతక వీరుల జాబితాలో విరాట్ కోహ్లీ (ఎఱతీఫ్ ఖశీష్ట్రశ్రీఱ) అగ్రస్థానంలో ఉండగా.. శభ్‌మన్ గిల్, డేవిడ్ వార్నర్‌లు సైతం నాలుగేసి సెంచరీలతో అభిమానులను అలరించారు.

## వైభవ్ ఆటకు అంతా ఫిదా కావాల్సిందే

న్యూఢిల్లీ,ఏప్రిల్11 గతేడాది ఐపీఎల్ లో వైభవ్ సూర్య వంశీ ఆట చూశాక.. ఏదో గాలివాటం ప్రదర్శన అంటూ కొట్టిపడేసినవారూ లేకపోలేదు. కానీ దేశవాళీతోపాటు అండర్-19 ఎమర్జింగ్ ఆసియా కప్‌లో వైభవ్ ప్రదర్శన అద్భుతమనే చెప్పాలి. సరేలే.. అక్కడున్నవారంతా వైభవ్ మాదిరిగా పిల్లలే కదా అని కామెంట్లూ వచ్చాయి. ఎప్పుడైతే ఐపీఎల్ 2026 సీజన్‌లో అడుగుపెట్టాడో.. ఇక్కడ చూపించమనండి అతడి సత్తా ఏంటో అని సోషల్ మీడియాలో సవాళ్లు విసిరారు. ఇప్పటికి రాజస్థాన్ నాలుగు మ్యాచులు ఆడింది. అన్నింటా విజయం సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో పరుగుల జోరు మొదలుపెట్టిన వైభవ్.. మ్యాట్ హెన్రీ వంటి అగ్రశ్రేణి బౌలర్‌పై ఆధిపత్యం ప్రదర్శించాడు. ఇక గుజరాత్‌తో అయితే సిరాజ్, రబాడ, ప్రసిద్ధ్‌కృష్ణనూ వదల్లేదు. వీరంతా ఒకెత్తు అయితే.. ముంబయితో మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా వేసిన తొలి బంతినే సిక్స్‌గా మలిచాడు వైభవ్. అరే.. బాబూ వాళ్లేమీ గల్లీ బౌలర్లు కాదు.. ప్రపంచంలోనే టాప్ బౌలర్లు.. అలాంటివారికి కాస్త రెస్పెక్ట్ ఇవ్వు అనే ఫ్యాన్స్‌కు తన బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చాడు ఈ 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609